ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phones: Editorial—72127
Offices: Three Lines—72124

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

క్యాబినెట్	249 సెం. మీ. వరకు సెం. మీ. 18	4.40
కంట్రాక్టు	250 సెం. మీ. 12 నెలలకు	8.80
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు		5.50
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం. మీ.		4.40
ప్యానల్స్ క్యాబినెట్		88.00
కంట్రాక్టు 120 ప్యానల్స్ 12 నెలలు		27.50

(సర్‌చార్జి 20% అదనం)
వివరాలకు: అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్

సుగుణ
ఒకసంవత్సరం
నకిలీలను చూసి మోసపోకండి
ది గ్లోస్ యింజనీరింగు కంపెనీ
138, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాదు-3

113134

సంపుటి : 14 సంచిక 218 • సికిందరాబాద్ 16—5—1974 గురువారం • 4 పేజీలు : 14 పైసలు

రైల్వే సిబ్బంది సమ్మెపట్ల సంఘీభావ ప్రకటనకై పాక్షికంగా భారత్ బంద్

పట్టణాల్లో మినహా ఇతరత్రా పౌర జీవనం మామూలుగా సాగిన స్థితి

అంగీకారం కుదిరిన అంశాల అమలుకై ప్రధానికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 15 (పి టి ఐ)

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యనిర్వాహకులు నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకుని రైల్వే సమ్మె పరిస్థితిని చర్చించారు.

పార్టీ ఉపనాయకుడు శ్రీ ఎ పి శర్మ ప్రధానికి ఈ విషయాన్ని గురించి వివరిస్తూ పార్లమెంటు ఉభయ సభలలో రైల్వేమంత్రి చేసిన ప్రసంగాలలో పై రుద్యాలున్నాయని ఎత్తిచూపారు అంగీకారం కుదిరిన అన్ని సూత్రాలను అమలు జరపాలని కోరారు.

విజయవాడ డివిజన్‌లోని ఆరుగురు రైల్వే ఉద్యోగుల తొలగింపు

విజయవాడ మే 15 పి టి ఐ)

దక్షిణమధ్య రైల్వేలోని విజయవాడ డివిజన్‌లో నేడు మరో ఆరుగురు ఉద్యోగులను డిస్మిస్ చేయడంతో ఈ డివిజన్‌లో ఉద్యోగాల నుండి తొలగించబడిన రైల్వే ఉద్యోగుల సంఖ్య పెరిగింది.

నేడు తొలగింపబడిన ఆరుగురిలో ఇద్దరు గూడు తెలాలలో పని చేస్తున్నారు ఒకరు రేవల్లలో పని చేస్తున్నారు. వీరికి తొలగింపబడిన రూపాయల చొప్పున జరిమానా విధించారు.

సమ్మెలో పాల్గొనడం ఇతర ఉద్యోగులను సమ్మెలో పాల్గొనమని బలవంతపెట్టడం విధేయులైన పని వారిని బెదరించడం అనే ఆరోపణలపై వీరిని ఉద్యోగాల నుండి తొలగించారు.

దృఢమై ఖరిని విడనాడరాదని మంత్రివర్గ రాజకీయ సంఘం పునర్నిర్ణయం

న్యూఢిల్లీ, మే 15 (పి. టి. ఐ)

ఇంచుమించు మొదటిసారి నేడు

దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మె పెద్ద పట్టణాలలో పౌరజీవనానికి తగు మాత్రం అంతరాయం కలిగించినప్పటికీ ఇతర ప్రాంతాలలో ప్రజలమీద అతి స్వల్పమైన ప్రభావాన్ని వేయగలిగినది

విన్న అర్థరాత్రినుండి నేటి అర్థరాత్రి వరకు 24 గంటలపాటు "భారత్ బంద్" జరపాలని ఐ. ఎన్. టి. యు. సి తన తక్కిన అనుబంధిత కార్మిక సంఘాలన్నీ పిలుపు నిచ్చినవి. ఈ బంద్ రైల్వేసిబ్బంది పట్ల దేశంలోని కార్మికవర్గాల సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటించడానికి ఉద్దేశించబడినది. అయితే ఆ లక్ష్యాన్ని ఈ బంద్ పూర్తిగా సాధించలేక పోయిందనే చెప్పాలి.

ఈ బంద్ కారణంగా ఏర్పడిన పరిస్థితిని మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల సంఘం నేటి మధ్యాహ్నం సమీక్షించినది రైల్వే సిబ్బంది సమ్మెవల్ల ఇతరులమీదకూడా దృఢమైన వైఖరినే అవలంబిస్తూ ఉండాలని నిర్ణయించినది.

కార్యాచరణ సమితి నిర్ణయం

రైల్వే సిబ్బంది ఉద్యమ కార్యాచరణ సమితి మాత్రం ఈ బంద్ దేశ కార్మిక వర్గం ప్రజాస్వామికవాదుల సంపూర్ణ సంఘీభావానికి, త్యాగదీక్షకు విదర్శకమని అభిప్రాయపడినది.

బంద్‌ను ప్రధానంగా అందులోను పట్టణ ప్రాంతాలలో బ్యాంకు ఉద్యోగులు, జీవిత బీమా సిబ్బంది, రోడ్డు రవాణా సిబ్బంది బలపరచారు. రవాణా సౌకర్యాలు దెబ్బతిన్నందున ఫాక్టరీల సంస్థలలో, ప్రభుత్వ కార్యాలయాలలో హాజరీ తగ్గిపోయింది.

బొంబాయిలో రైల్వే అధికారులు స్వయంగా పబ్లిక్ సర్వీసులన్నిటిని ఉపసంహరించారు. దీనివల్ల పనిలోకి వెళ్ళదలచుకున్నవారు కూడా ఇళ్ళలోనే ఉండిపోయే పరిస్థితి ఉత్పన్నమైంది.

బొంబాయితోపాటు కలకత్తా, మద్రాసు నగరాలలో కూడా హార్బర్‌లో పని స్తంభించి పోయింది. కాని బొంబాయిలో అనుమతులు ఇతర పారిశ్రామిక సంస్థలు మామూలు ప్రకారం పని చేశాయి. ఈ మినహాయింపులు పనివారు పరివారాలు ఉండేవారే గనుక రవాణా సౌకర్యాలు లేక పోవడం వారికి ఇబ్బందిని కలిగించలేదు.

ఢిల్లీలో రవాణా సంస్థ ఉదయం కొన్ని బస్సులను నడిపింది ఆటోలు ఆటోలు కూడా బాలవరకు నడువలేదు అయితే కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలలో సిబ్బంది మామూలుగా హాజరైనారు. బ్యాంకులు, జీవితబీమా కార్యాలయాలు పని చేయలేదు. కొన్ని బాటలలో దుకాణాలు కూడా మూసివేశారు ఇతర రకాల వ్యాపారం మామూలుగా సాగినది. పాయంత్రానికి ఎక్కువ సంఖ్యలో బస్సులు నడిచి సాధారణమయ్యాయి.

కల్కత్తాలో పోలీసుల బందోబస్తు మధ్య బస్సులు నడిచాయి. పోలీసులు లాఠీ ప్రయోగించారు.

పత్రికలు బంద్

బొంబాయిలో ఆలిండియా రేడియో విలేకరులు, ఆకాశవాణి విలేకరులు మినహా పత్రికల వారంతా సమ్మెలో పాల్గొన్నారు ఆ కారణంగా ఈరోజు పొయంకాలం పత్రికలు రాని. రేపు ఉదయం పత్రికలు రాని నెలకొనబోవు, ఈరోజుఉదయం వెలువడిన పత్రికలను సైతం హాకర్లు ఇళ్ళలోకి తెచ్చి ఇవ్వారే తప్ప కొట్లలో అమ్మలేదు.

అహమదాబాదులో కూడా పత్రికల సిబ్బంది ఎవ్వరూ పనిలోకి వెళ్ళలేదు కనుక రేపు పత్రికలు వెలువడవు. పూనాలో కూడా నేడు పత్రికల కార్యాలయాలు నేడు పని చేయలేదు.

తమిళనాడులో బస్సులు నడువలేదు బ్యాంకులలో వ్యాపారం అట్టే సాగలేదు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌లో పూర్తి సమ్మె జరిగినది. దుకాణాలు హోటళ్ళు మామూలుగా పనిచేశాయి. హార్బర్‌లో పని స్తంభించినది.

పారిశ్రామిక పట్టణమైన కోయంబతూరులో పూర్తి బంద్ జరిగింది.

కర్ణాటకలో బంద్ శాంతియుతంగా సాగిపోయింది. హుబ్లీ-ధార్వార్ మంగుళూరుల్లో బంద్ పూర్తిగా జరిగినది. బెంగుళూరులో పాక్షికంగా జరిగింది. హెచ్.ఎ.యల్, హెచ్.ఎం.టి., భారత్ ఎర్త్ మూవర్స్ కర్మాగారాలలో పనిజరగిపోయింది. తక్కిన కర్మాగారాలు పని చేశాయి. విద్యాసంస్థలు మామూలుగా పని చేసినవి.

కేరళలో బంద్‌కు తగుమాత్రం మద్దతు లభించినది. ఎర్నాకులం, కోజికోడ్‌లో 50 శాతం కార్మికులు సమ్మెలో చేరారు. క్విలన్‌లో ఎక్కువ మంది సమ్మెలోచేరారు వీహార్‌లో సమ్మెకు పెద్దగా మద్దతు లభించలేదు. పాట్నాలో బ్యాంకులు, ఎల్. ఐ. సి. సిబ్బంది తప్ప ఎవ్వరూ బంద్‌లో పాల్గొనలేదు.

బంద్ ప్రోత్సాహంతో కోర్కెల సాధనకు సమ్మె కొనసాగింపు

సిబ్బందికి కార్యాచరణ సమితి ఉద్బోధ

న్యూఢిల్లీ, మే 15 (పి.టి.ఐ)

నేటి పార్శ్వతిక సమ్మె ద్వారా దేశపు కార్మిక జనం ప్రదర్శించిన సంఘీభావం నుండి సమ్మె చేస్తున్న రైల్వే సిబ్బంది ఉత్సాహాన్ని పూరించుకొనాలని గౌరవప్రదమైన పరిష్కారం కుదిరే వరకు సమ్మెను కొనసాగించాలని రైల్వే సిబ్బందిని జాతీయ నాయకులు కోరారు.

రైల్వే పౌరాట జాతీయ సమన్వయ కమిటీ కార్యాచరణ సంఘం దేశవ్యాప్తంగా జరిగిన బంద్‌ను సమీక్షించిన తర్వాత నేటి మధ్యాహ్నం ఈ పిలుపును ఇచ్చింది.

ఐ ఎన్.టి యు సి. మినహా మిగతా కేంద్ర కార్మిక సంఘాల సమావేశాన్ని రేపు ఏర్పాటు చేస్తున్నారు ఇకముందు అనుసరించవలసిన చర్యను ఈ సమావేశంలో పరిశీలిస్తారు.

దాంగే వ్యాఖ్య

న్యూఢిల్లీ:-ఆర్థిక రంగంలో ప్రభుత్వం అమలు జరుపుతున్న విధానాలపై శ్రామిక ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారనడానికి దేశవ్యాప్తంగా జరిగిన నేటి సార్వత్రిక సమ్మె నిదర్శనమని అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కమ్యూనిస్టు నాయకుడైన ఎస్. ఎ. డాంగే వ్యాఖ్యానించారు.

రైల్వే ఉద్యోగులు సంతృప్తికరమైన పరిష్కారాన్ని పొందినట్లయితే వరకు జాతీయ కార్మిక సంస్థలు మద్దతు ఇవ్వగలవని డాంగే తెలిపారు.

బొంబాయి రైల్వే సమ్మెకు మద్దతుగా భారత్ బంద్‌లో పాల్గొన్న శ్రామికులందరిని బొంబాయి ట్రేడ్ యూనియన్ నాయకులు అభినందించారు. ఈ సమ్మెకు ప్రభుత్వం సత్వరంగా పరిష్కరించకపోతే కార్మిక సంఘాలు తిరిగి తర్వాత తీసుకొనాలని ఈ నాయకులు కోరారు.

పశ్చిమ జర్మనీ అధ్యక్షులుగా షెల్

బాన్, మే 15 (ఎ.ఎన్-పి.)

పశ్చిమజర్మనీ ఫెడరల్ రిపబ్లిక్‌అధ్యక్ష పదవికి మాజీ విదేశాంగ మంత్రి వాల్టర్ షెల్‌ను ఫెడరల్ అసెంబ్లీ ఎన్నుకున్నది ప్రసుతం తూపదవిలో గుస్తావ్ హీనెమన్ ఉన్నారు.

సామాన్యుని ఆసక్తి చూరగొనని బంద్

విజయవాడ, మే 15 (పి టి ఐ)

రైల్వే సిబ్బంది సమ్మెపట్ల సానుభూతి సూచకంగా జాతీయ పక్షాల పిలుపు మేరకు నిర్వహించిన బంద్‌పట్ల సామాన్యుడు ఏ మాత్రం సానుభూతి పడలేదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు అన్నారు

సాధిక పెన్షన్లు తదితరాలకు శాంతి స్థాపన దేశపు ముఖ్యమంత్రి సమ్మెలు ఆందోళనలవల్ల సమస్యలు పరిష్కారం కావని అన్నారు దేశంలో కోటాది మందికి రోజుకోపూటయినా కడుపు నిండా భోజనం దొరకనప్పుడు తామిట్లా సమ్మె చేయడం న్యాయమా అని రైల్వే సిబ్బంది ఆలోచించుకోవాలని అన్నారు. వచ్చే పదేళ్ళవరకు సమ్మెలు మానివేయాలని ఆయన కోరారు.

సమతు ఆంధ్రప్రదేశ్ పర్మింగ్ ఇంజనీర్లు యూనియన్ అధ్యక్షుడు శ్రీ వి జి బాలకృష్ణ అధ్యక్షత వహించారు

పరిష్కారమార్గం కనిపెట్టాలని ప్రజానికి రాష్ట్రపతి సూచన

20 నిమిషాలపాటు సాగిన సమావేశంలో రైల్వే సమ్మె పరిస్థితి సమీక్ష

న్యూఢిల్లీ, మే 15 (పి టి ఐ)

రైల్వే సిబ్బంది కోర్కెలను సంప్రదింపుల ద్వారా పరిష్కరించడానికి మార్గం కనిపెట్టాలనీ. రైల్వే పనివారు నిస్పృహ భావం లేకుండా పనిలో చేరడానికి పరిస్థితులు కల్పించాలనీ రాష్ట్రపతి శ్రీ వి వి గిరి నేడు ప్రధాన మంత్రికి సూచించినట్టు తెలుస్తున్నది.

శ్రీమతి ఇందిరా గాంధీ నేడు శ్రీ జగజీవన్‌రామ్ శ్రీ నూరుద్దీన్‌అలీ అహమదలను వెంటబెట్టుకుని రాష్ట్రపతి భవనానికి వెళ్ళి శ్రీ గిరిని కలుసుకున్నారు. 20 నిమిషాలసేపు రైల్వే సమ్మెపై వారిమధ్య సంప్రదింపులు జరిగాయి.

అంతకుముందు మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల సంఘం సమావేశమై ఎనిమిది రోజుల సమ్మెను సమీక్షించినది.

రాష్ట్రపతితో ప్రధాని పత్యేకంగా చర్చించి అధికారికంగా ఏమీ తెలియదు కాని విశ్వసనీయమైన వర్గాలద్వారా తెలిసిన దాన్నిబట్టి రైల్వేలో కార్మికోద్యమ స్థాపకుడైన శ్రీ గిరి ఏదో మార్గం కనిపెట్టాలని అభిప్రాయపడ్డట్టు తెలుస్తున్నది.

రాష్ట్రపతివద్ద ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయా తెలియదు.

సిబ్బంది కోర్కెలు ఎనిమిదింటిలో ఆరింటిని పరిష్కరించామని ప్రభుత్వం అంటున్నది గనుక ఏ విధంగా వాటిని పరిష్కరించారో వివరిస్తూ ప్రభుత్వం ఒక పత్రికను వెలువరచవలసి వుంటుందని సిబ్బంది కార్యాచరణ సమితి వారు ప్రభుత్వం మొదట అంగీకరించిన దాని విషయంలో కూడా మళ్ళీ వెనక్కిపోయిందని ఆరోపిస్తున్నారు. పని చేసిన కాలానికి జీతాలు కూడా ఇవ్వలేదని, కనీసం వారు అర్హించుకున్న జీతాలైనా వెంటనే చెల్లించాలని సమితి కోరుతున్నది.

గడచిన రెండు రోజులలో రాష్ట్రపతి రైల్వే మంత్రి శ్రీ మిశ్రాను, రైల్వే బోర్డు చైర్మన్ శ్రీ ఎం. ఎన్ బెరీని కలుసుకుని జార్జి ఫెర్నాండెజ్‌ను అరెస్టు చేసేవరకు జరిగిన సంప్రదింపుల వివరాలను తెలుసుకున్నారు.

రాష్ట్రపతికి కాంగ్రెస్ ఎం. పి. ల విజ్ఞాపన

న్యూఢిల్లీ, మే 15 (పి టి ఐ)

కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యుల బృందం ఒకటి నేటి ఉదయం రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుసుకొని రైల్వే సమ్మె పరిస్థితిని గూర్చి చర్చించారు. పలువురుసభ్యులు సంతకాలతో ఒక విజ్ఞాపన పత్రాన్ని కూడా రాష్ట్రపతికి సమర్పించారు

తమ సమ్మె రాజకీయదురుద్దేశాలతో కూడుకొన్నదని ప్రజలను బాగా ఇబ్బందులకు గురిచేస్తున్నదని కాంగ్రెస్ ఎం. పి. లు ఉద్ఘాటించారు

సమ్మె పరిస్థితిపై ప్రధానితో ఎప్పటికప్పుడు మాట్లాడి తెలుసుకుంటూనే ఉన్నామని రాష్ట్రపతి హామీ ఇచ్చినట్టు వారు చెప్పారు.

రైల్వేలలో తమ నాయకత్వ బలం పెంచుకోవడానికి కొందరు స్వార్థపరులు బలవంతాన యీసమ్మెను తీసుకువచ్చారని ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకతప్పని పరిస్థితి సృష్టించి, కార్మికోద్యమాన్ని వెన్నుపోటు పొడిచారని కాంగ్రెస్ సభ్యులు రాష్ట్రపతికి చెప్పారు.

రైల్వే సిబ్బంది అందరిచేత సమ్మె చేయించలేక నిర్బంధపర వస్తువుల రవాణాను ఆపలేక వివిధమైన యీ శక్తులు తమ పదవు నిలుపుకోవడం కోసమేమీ (రాష్ట్రపతి) కోళ్ళం కోడుతున్నారని యీసభ్యులు రాష్ట్రపతికి స్పష్టం చేశారు.

రాజ్‌నారాయణ్ అరెస్టు

లక్నో, మే 15 పి టి ఐ)

యస్ యస్ పి నాయకుడు శ్రీ రాజ్‌నారాయణ్‌ను ఉత్తర ప్రదేశ్ సరిహద్దులోని షాహదరాదనా నేడు అరెస్టు చేశారుఆయనాన్ని హింసాకాండకు రెచ్చగొడుతూ కరపత్రం పంచారని ఆయనపై నేరం మోపారు

ఏవిద మండలాలలో మరికొన్ని కొత్త రైళ్లు

న్యూఢిల్లీ, మే 15 (పి.టి.ఐ.)

బంద్‌వల్ల రైళ్ళ రాకపోకలకు అంతరాయం ఏర్పడిన బొంబాయినగరం మినహా ఇప్పటివరకు సమ్మె తీవ్రంగా నడవని పలు స్థలాలలో రైల్వే సిబ్బంది నేడు అధిక సంఖ్యలో డ్యూటీలో జేరారని రైల్వే మంత్రిత్వశాఖ ప్రతినిధి తెలిపారు.

గత ఇరువది నాలుగు గంటలలో అదనంగా పదివేల మంది రైల్వే ఉద్యోగులు డ్యూటీలోచేరారని అందువల్ల గూడ్స్ బళ్లు మరియు జీతాలు బంధ్రను నడిపాయని పెంచడానికి వీలయినదని ఆ ప్రతినిధి తెలిపారు

ఉత్తర రైల్వేలో రేపటికుండి ఢిల్లీలోని ఎక్స్‌ప్రెస్ రెండువైపు పులకుండి పరుగుతుంది అదనంగా ఆరు పట్నాలు నడిపేటట్టున్నారు. ఈ రెండుబస్సు ఢిల్లీ ప్రాంతంలోని ప్రయాణీకుల రాకపోకలకు తోడ్పడుతాయి.

టాటానగర్ పాట్నా మధ్య నడవకే దక్షిణ బీహార్ ఎక్స్‌ప్రెస్‌ను రేపటి నుండి పరుపుతున్నారు తూర్పు రైల్వేలో రేపటి నుండి అదనంగా ఐదులోకల్ ప్యాసెంజర్ రైళ్లను ప్రవేశ పెడుతున్నారు

దక్షిణమధ్య రైల్వేలో సికిందరాబాద్ నుండి కర్నూల్, పూర్ణా, పూర్ణామన్మాడ్ మధ్య నాలుగురైళ్లను రెండువైపుల నుండి పరుపుతారు. తూర్పు రైల్వేలో ఐదు జతల స్పెషల్స్‌ను పరుపుతారు ఇవి కలకత్తాకు హౌరాగాయలు గ్రుడు వేసేలా మొదలయిన ఆహార పదార్థాలను తీసుకొని వస్తాయి మ.దాన్‌లో నేడు సబర్బన్ రైళ్లు (మిగతా 2వ పేజీలో)

రాష్ట్రంలో సార్వత్రికసమ్మె ప్రభావం అతిస్వల్పం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 15

రైల్వే సిబ్బంది పట్ల సానుభూతి సూచకంగా కాంగ్రెసేతర పార్టీల పిలుపుపై నేడు జరిగిన బంద్‌వల్ల నగరంలో సామాన్య ప్రజాజీవితం కొంత అస్తవ్యస్తమైనది. ముఖ్యంగా ఆర్. టి. సి. బస్సులు నడవకపోవడంవల్ల సామాన్యుడికి కాలు విరిగినట్లయింది ఉద్యోగులు కార్యాలయాలకు వెళ్ళలేకపోయారు. జీవిత బీమా సంస్థ సిబ్బంది, బ్యాంకుల సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారు. రిజర్వుబ్యాంక్‌తోసహా అన్ని బ్యాంకులలో కార్యకలాపాలు పూర్తిగా స్తంభించిపోయినవి.

ప్రైవేట్ ప్రభుత్వరంగ పారిశ్రామిక సంస్థలలో కొన్నింటిలో సిబ్బంది సమ్మె జేశారు మరికొన్నింటిలో సమ్మె జేయలేదు. సికింద్రాబాద్ పోలీసు సిబ్బందిని కర్మాగారానికి వేరు వేసే బస్సులలో పనివారిని ఎక్కనివ్వకుండా ఇతర పనివారు కొందరు గుంపులుగా వెళ్ళి అడుకాయిందారు వలికంగా ఎక్కువమంది పనిలోకి రాలేకపోయారు. బంజారాహిల్స్, ఐ డి పి.యల్., మాడరన్ బేకరీలలో పనివారు బందోలో పాల్గొన్నారు రిపబ్లిక్ ఫోర్జ్, ఇండియన్ టెలాసేటర్స్, భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ సంస్థలు నగరంలో నివసించే పనివారికి సంబంధించి సంతవరకు సెలవు ప్రకటించినవి.

నోటీ జంటనగరాలలో అన్నిదుకాణాలు హోటళ్ళు, సినిమాలు యథా ప్రకారం వ్యాపారము సాగించినవి. టాక్సీలు, ఆటోలు సైకిల్‌రిక్షాలు యథాప్రకారం తిరగడమేగాక బాగా డబ్బు చేసుకున్నాయి. కొన్ని ప్రైవేట్ సర్వీసులను నడపడానికి ప్రభుత్వం తాత్కాలికంగా అనుమతి ఇచ్చినది. జిల్లాలలో కూడా బస్సులు ఆగిపోయినట్లు ఈ విధముగా ప్రైవేట్ బస్సులు నడపడానికి అనుమతినిచ్చారు.

ప్రైవేట్ బస్సులకు పర్మిట్లు

మొత్తం 2180 ప్రైవేట్ బస్సులు తిరగడానికి తాత్కాలిక పర్మిట్లు ఇచ్చినట్లు అధికార ప్రతినిధి ఒకరు నేడు పత్రికా విలేకరులకు చెప్పారు.

నగరంలో వంద ప్రైవేట్ బస్సులకు అనుమతి ఇచ్చారు.

కృష్ణా డివిజన్‌లో నిర్ణీత కార్యక్రమాల ప్రకారం బస్సులు పయనించినట్లు తెలుస్తున్నది. విజయవాడలో సిబ్బందిని తయారు పెట్టి పనిలోకి రాకుండా చేయడానికి యత్నించిన ఇరవై మందిని అరెస్టు చేశారు.

నిర్మల్ డివిజన్‌లో పట్టణపు ఆర్.టి.సి బస్సులు మామూలుగా నడిచాయి. మిగతా తెలంగాణా ప్రాంతంలో బస్సులు నడవలేదు కర్నూల్‌డివిజన్‌లో అదోని తప్పించి మిగతా డివిజన్లలోఅన్ని సర్వీసులు మామూలుగా నడుస్తున్నాయి. నెల్లూరు డివిజన్‌లో అన్ని బస్సులు నడిచాయి.

విజయవాడ, కాకినాడ, విశాఖపట్నం, గుంటూరు, ఒంగోలు మొదలైన పట్టణాలలో సర్వీసులు యథాప్రకారం నడిచాయి.

నేడు ఆర్. టి సి. ప్రధాన కార్యాలయంలో నూటికి 85 మంది హాజరై పట్టు అధికార ప్రతినిధి చెప్పారు. వర్క్ (మిగతా 2వ పేజీలో)

బంద్‌నాడు హర్యానా విద్యుచ్ఛక్తి బోర్డు సిబ్బంది సమ్మె విరమణ

చండీగఢ్, మే 15 (పి.టి.ఐ)

హరియానా విద్యుచ్ఛక్తి బోర్డు ఉద్యోగులు 20 రోజులుగా జరుపుతున్న విరవధిక సమ్మెను బేషరతుగా విరమించినట్లు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ బి. డి. శర్మ నేడు ప్రకటించారు.

తమకు పక్షులకు హామీ కావలసినదిగా సిబ్బందికి ఆయన విజ్ఞప్తి చేశారు. విద్యుచ్ఛక్తి సంక్షోభంవల్ల హరియానా ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యాను, దేశ ఆర్థిక క్షేమ పరిస్థితుల దృష్ట్యా యీ సమ్మె విరమించినట్లు శ్రీ శర్మ వివరించారు.

"ఈ చర్యవల్ల విద్యుచ్ఛక్తి బోర్డు అధికారులకు, సిబ్బంది వాయకులకు మధ్య చర్చలకు దోహదకరమైన వాతావరణం ఏర్పడగలదని ఆయన ఆశాభావం ప్రకటించారు.

రైల్వే సమ్మెలో జోక్యం చేసుకోడానికి కరుణానిధి విముఖత

మద్రాసు, మే 15 (పి.టి ఐ.)

రైల్వే సమ్మెను పరిష్కరించడానికి రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి యత్నిస్తున్నారు గనుక తమ జోక్యం అవసరమని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి నేడు అన్నారు.

ప్రజల కార్మికవాదులయిన రాష్ట్రపతి ఈ వివాదాన్ని పరిష్కరించడానికి తమద్దలవి శ్రీ కరుణానిధి అన్నారు మదురైమాయి, ఎన్.జి. గోరేల విజ్ఞాపనకు సమాధానంగా శ్రీ కరుణానిధి అలా అన్నారు.

మద్రాస్, హౌరా మెయిల్‌కు కొద్దిలో తప్పిన ప్రమాదం

కటక్, మే 15 (పి.టి.ఐ)

ఆగ్నేయ రైల్వే తూర్పుతీర మార్గంలో నేటి ఉదయం మద్రాస్-హౌరా మెయిల్‌కు పెద్ద ప్రమాదం తప్పినది. ఏడ్పిట్టిను తొలగించినట్లు ట్యాంగ్‌కువ్ కనుగొని, ఎర్రజెండా పాతి ఎదురుగా వస్తున్న ట్రెయిన్‌ను ఆపారు.

మెయిల్ ట్రెయిన్‌కు భువనేశ్వర్‌కు వెనుకకు తీసుకువెళ్ళారు.

రైల్వే అధికారులు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

ఒప్పందాలపై నేడు సంతకాలు తదుపరి ముజీబ్ స్వదేశ పయనం

న్యూఢిల్లీ మే 15 (పి.టి.ఐ.)

భారతబంగ్లాదేశ్‌లమధ్య ఆర్థిక సహకారం వాణిజ్యానికి సంబంధించిన ఒప్పందాలను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ బంగ్లాదేశ్ ప్రధాని షేక్‌ముజిబర్ రహమాన్ మధ్య ఈ సాయంత్రం మూడు గంటలసేపు జరిగిన సమావేశంలో నిశితంగా పరిశీలించారు. భారతబంగ్లాదేశ్ సరిహద్దులలో నడుమల దొంగరవాణాను నిరోధించడానికి ఉభయదేశాల ప్రధానులు కొన్ని నిర్ణయాలు తీసుకున్నారని తెలుస్తున్నది.

ఆర్థిక సహకారానికి సంబంధించిన ఒప్పందంపై ఈ సాయంత్రం జరుగవలసిన సంతకాలు రేపు ఉదయానికి జాయదా పడినవి.

బంగ్లాదేశ్ ప్రధాని షేక్‌ముజిబర్ రహమాన్ భారతదేశానికి బయలుదేరడానికి ముందు రేపు ఈ సంతకాలు జరుగుతాయి.

ఉభయదేశాల మధ్య జరుగుతున్న సమావేశాలకు ఒప్పందాలు సంయుక్త ప్రకటనకు నేడు మంత్రులు అధికారులస్థాయి సమావేశాలలో వివరవరలాడారు. ఆర్థిక సహకార ఒప్పందంలో బంగ్లాదేశ్‌లో భారతదేశం ఏర్పరచే ఎరువుల కర్మాగారం స్థాపనకు ఇనుము ఫ్యాక్టరీ ప్రసావన ఉంటుందని తెలుస్తున్నది నేటి ఉదయం ఉభయదేశాల విదేశాంగ మంత్రులు సమావేశమైనారు.

టూత్‌పేస్ట్ ధర పెరుగుతుంది...

PASTE
ఫారూకీ పండ్లపొడి
మీ డబ్బును లేదా చేస్తుంది,
మీ దంతాలను కాపాడుతుంది
వళ్ళను చాలాకాలం వరకు దృఢంగా బలపరుస్తుంది
తయారు చేయువారు :
కార్ఖానా జిందా తిలిస్మాత్
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్
FAROOKY TOOTH POWDER
ఎప్పుడూ పారూకీ పండ్లపొడి! వాడితే మీ పళ్ళు తెల్లగానూ, దృఢంగానూ ఉంటాయి. పారూకీ పండ్లపొడి వంట మీ చిగుళ్ళు గట్టి పడతాయి దంత వ్యాధులను అరికట్టండి. పారూకీ పండ్లపొడి వాడి డబ్బును ఆదా చేయండి.
KALPAKZT/7G1/74

...పరి దేశ మ... 7.10 ... ...ద్యాలన్నీ గం. 2.00ల నుండి గం. ...8 వరకు.

దినమంతయు సర్వ సాధారణముగా ...భవము.

ఉదయము కీడారంగ సంబంధ విషయ...లకూ ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ గృహ వసతియందు ...త్రులకూ శుభము.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ గృహములు ...హములు కొనుగోలు చేయుటకూ ఐశ్వర్యం...తంకూ శుభము.

వ్యాపార రంగం:- నిండి బంగారముల ...కులు షేర్ల ధర హెచ్చును. మూలిక, ...నె గింజలు, ప్రత్తి, ఆవనూనె యథా ...తముగా నుండును.

ఆంధ్ర భూమి

గురువారం, 16 మే 1974

అవివేకపు-టంచుల్లో

ఇండియా, బాంగ్లాదేశ్ సరిహద్దుల నిర్ధారణ విషయంలో పరిపూర్ణమైన ఒడంబడిక కుదిరింది:- 1947లో దేశ విభజన ధర్మమా అని నాటి నుండి నేటి వరకు ఈ సరిహద్దు వివాదం నడుస్తూనేఉంది:- భారత-బాంగ్లాదేశ్ ప్రధానులిద్దరూ ఈ విషయాన్ని కూలంకషంగా చర్చించి సముచితమైన ఒప్పందానికి వచ్చారు;- వివాదాలకు తావు లేకుండా సరిహద్దును గుర్తించడానికి అనుసరించవలసిన సూత్రాలను ఉమ్మడిగా ఆమోదించారు:- రేపు కీడు ప్రక్కలా ఉభయ దేశాలకు పరగణాలు ఉన్నాయి:- ఇండియా పరగణాలు బాంగ్లా సరిహద్దు అవతల 120, ఇటు ప్రక్క బాంగ్లాదేశ్ పరగణాలు 70 ఉన్నాయని తెలుస్తున్నది:- పరస్పర అవగాహనా, స్నేహం ఉన్నచోట ఈ సమస్యను పరిష్కరించడం అసాధ్యం కాదు:- ఇన్నాళ్ళకు అదే జరిగింది -

అది అంతర్జాతీయ సరిహద్దు:- భారత బాంగ్లాదేశ్‌లు రెండూ సర్వతంత్ర స్వతంత్ర రాజ్యాలు:- ఐనప్పటికి ఇన్నాళ్ళకు సుహృద్భావం ఏర్పడింది గనుక సమస్య మంచువలె విడిపోయింది:- ఏవో కొన్ని చదరపు కిలో మీటర్ల విషయంలో తగాయిదాలు పెంచుకోవడం కంటే ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో దాన్ని పరిష్కరించి స్నేహాన్ని పెంపొందించుకోవడం ఎక్కువ ముఖ్యమని ఉభయ దేశాల ప్రధానులు అంగీకరించారు గనుక సమస్య పరిష్కారమైంది:- కర్ణాటక, మహారాష్ట్ర ముఖ్యమంత్రులిద్దరూ ఆ పాట పరస్పర స్నేహాన్ని అలవరచుకోలేక రెండు రాష్ట్రాల మధ్య సరిహద్దును వివాదాస్పదం చేసి కలహించుకొంటున్నారు:- బెల్గామ్ మొదలైన కొన్ని ప్రాంతాల విషయంలో ఉభయ రాష్ట్రాల మధ్య వివాదం తలయెత్తటమే గాక, ద్వేషాలు పెరగటమేగాక, కొంత కాలం క్రితం భీషణ సంగ్రామాలు కూడా చెలరేగాయి:- వారితో ప్రమేయం లేకండా ఉభయ రాష్ట్రాల రాజకీయ నాయకులు వైషమ్యాలకు ఇంధనం వేస్తున్నారు:- సమస్య అలా రాజుకుంటూనే ఉన్నది:- ఇది అంతర్జాతీయ సరిహద్దు తగాయిదా కాదు:- ఐనా, అంతకంటే ఎక్కువ స్థాయి చేరుకుంది.

సరికొత్తగా ఒక విపాదజనకమైన మలుపు తిరిగింది:- కర్ణాటక ప్రభుత్వానికి తెలియకండా కొందరైనా తెలియజేయకండా మహారాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ ...ర్డ్ మెంట్ కాల... బెల్గామ్‌లో నెల... ...దటు:- ఈ విషయం ...లిసేసరికి కర్ణాటక అసెంబ్లీ సభ్యులలో కొందరికి ఉద్రేకం కలిగింది:- అసెంబ్లీలో ప్రశ్నలు వేసారు:- పబ్లిక్ వర్క్స్ మంత్రి అప్పటికి "మేల్కొని, విషయాన్ని దర్యాప్తు చేసి అలాంటి మహారాష్ట్ర డిపార్ట్ మెంట్ ఆఫీసు ఒకటి బెల్గామ్‌కు తరలించిన మాట నిజమేనని మర్నాడు కర్ణాటక అసెంబ్లీలో ప్రకటించారు:- రాజ్యాంగ రీత్యా అది అక్రమం కాకపోయినప్పటికి, మహారాష్ట్ర ప్రభుత్వం అలాచేయడం సమంజసం కాదని మంత్రిగారే అంగీకరించారు:- సరిహద్దు సమస్యకూ దీనికి సంబంధం ఉండితీరిందన్నారు:- బెల్గామ్‌లో మహారాష్ట్రీలను సంఘటితపరచి, సరిహద్దు విషయంలో ఉద్రేకాలు పెంచడానికే మహారాష్ట్ర ప్రభుత్వం ఇలా చేసిందన్నారు:- మహారాష్ట్ర ఏకీకరణ సమితికి ఇతోధిక బలం చేకూర్చడానికి మహారాష్ట్ర ప్రభుత్వం లోపాయికారిగా ప్రయత్నాలు చేస్తున్నదట;-

వ్యవహారం ఒకటో రకం గూఢచారికధవలె తయారైంది:- బెల్గామ్‌లో మహారాష్ట్ర ప్రభుత్వ చూడచారులు:- ఉభయ రాష్ట్రాల మధ్య దౌత్య సంబంధాలకు ప్రమాదం:- కర్ణాటక ప్రభుత్వ దర్యాప్తు:- మహారాష్ట్ర ముఖ్యమంత్రి నాయక్ గారికి ఇందులో గట్టి సంబంధం ఉందని అనుమానం.- ఇదంతా పరికిస్తే 18వ శతాబ్దం నాటి మరాఠా - కర్ణాటక యుద్ధాలు జ్ఞాపకం వస్తున్నాయి:- ఇంతకూ బెల్గామ్ ఎక్కడుంది? కర్ణాటకరాష్ట్రంలో ఉంది:- కర్ణాటక స్వతంత్ర రాజ్యమా? కాదు:- కర్ణాటక, మహారాష్ట్రాలు రెండూ ఇండియాలో భాగం:- భాషాపరంగా రాష్ట్రాల విభజన పరిపాలనా సౌలభ్యం కోసమూ, జాతీయ భావల వికాసం కోసమూ జరిగింది:- అంతే గాని ఇరుగు రాష్ట్రం, పొరుగు రాష్ట్రం వారిని రానివ్వకండా అటకాయించడానికి కాదు:- సరిహద్దు తగాయిదాలు తీర్చుకోడానికి అంతకంటే కాదు:- ఇటీవల ప్రాంతీయ దురభిమానాలూ, రాష్ట్ర దురభిమానాలూ ఎంత వరకు వచ్చాయంటే స్థానికులకు మాత్రమే సకల హక్కులూ" అని ప్రతిరాష్ట్రీయూ ప్రకటించే వైరితలల స్థితికి వచ్చింది:- జాతీయంగా ఇంగిత జ్ఞానం హరించిపోతున్నది.- అందరూ భారతీయులు అన్నమాట కేవలం మర్యాదకోసం అంటున్నారు గాని, అందులో ఎవరికీ నమ్మకంలేదు:- బెంగాలీలూ, అస్సామీలూ, తమిళులూ, ఆంధ్రులూ, తెలంగాణీయులూ, కేరళీయులూ ఈరకంగా వరాలుగా ఎక్కడికక్కడ అందరూ విడిపోతున్నారు:- పరస్పరం కత్తులు దూసుకొంటున్నారు - భారతీయుడు అదే విందజీవి ఇరాళ ఎక్కడా కానరాడు:- ఎటు చూసినా సరిహద్దు తగాయిదాలు:- ప్రాంతీయ ద్వేషాలు:- నదీజలాల వివాదాలు:- నేటినీతి బాహ్య రాజకీయ సంరంభంలో వీటిని అరికట్టడం అసంభవం:- అనేక రుగ్మతలతో తిసుకొంటున్న రాజకీయాలు కక్షలను, కావేషాలను పెంచుతున్నాయి:- బలీయం జాతీయసమైక్యత సంపూర్ణంగా భగ్నమవటం:-

బలపడమైన, నిర్మాణాత్మకమైనదేదీ దేశంలో జరగడం లేదు:- ఎటుచూసినా వర్గవిభేదాలు:- విధ్వంసకకాండ కోసం అయావర్గాలు సంఘటిత మౌతాయిగాని జాతీయసాయిలో నిర్మాణాత్మకమైన కృషికోసం కాదు;- అందరూ కలసి దేశాన్ని ముందుకు తీసుకువెళ్ళాలనే ఆకాంక్ష ఏనాడో హరించింది;- ప్రతిపక్షమూ తన స్వప్రయోజనం కోసం దేశాన్ని ధ్వంసం చేయడానికి వెనుకాడడంలేదు:- చివరకు ఈ దేశం ఎవరిదిఅంటే ఎవరిదో తెలియనిస్థితికి అందరూ వచ్చారు.- ఎవరిదో మనది మాత్రం కాదు.- దేశాన్ని వెనక్కు దిగలాగి విధ్వంసక కార్యక్రమాలనే అందరూ చేపడుతున్నారు:-

సమ్మెలు, బంద్‌లు, ధర్నాలు, లాకౌట్‌లు, హింసాకాండ:- పాలక వర్గాలవారి రాజకీయ సంరంభంకూడా వాళ్ల పదవుల సంరక్షణ వరకే పరిమితం:- ఎన్ని దుష్కార్యాలు చేసినాసరే పదవి రక్షించుకోవాలి:- దేశం ఏమైనా ఫరవాలేదు:- అందువల్ల ప్రజలలోని స్వార్థ ప్రవృత్తిని ఎక్కడికక్కడ రెచ్చగొట్టడానికి పాలకులే ప్రయత్నిస్తున్నారు:- ప్రజాదృష్టిని క్షుద్ర సమస్యల మీద కేంద్రీకరింపచేస్తున్నారు:- స్వాతంత్ర్యంవచ్చిన నాటినుండి నేటివరకు దేశానికి ఎప్పుడూ ఎదో ఒకఉప్పెన, ఒక సంక్షోభం, ఒక కల్లోలం:- ఇరవై ఏడు సంవత్సరాల అమూల్యరాజకీయ స్వాతంత్ర్యాన్ని పాలకులు వృథాచేసారు:- వాళ్ల ప్రజల్ని పెడదోవపట్టించకండా తాము పెడదోవలో విహరించకండా ప్రాథమికసమస్యల వైపు దృష్టిమరల్చి కృషిచేసే సమయం ఇప్పటో వస్తుందనే ఆశ అంతరించింది:-

దీర్ఘ వ్యాధుల చికిత్సకై హోమియో ఆస్పత్రి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 15

నగరంలో సుశిక్షితులు, సమర్థులు అయిన హోమియోపతి డాక్టరు కొందరు దీర్ఘ వ్యాధుల చికిత్సకై టూపి బజార్‌లో ఒక పరిశోధనా వైద్యశాలను ఏర్పాటు చేశారు

ఈ వైద్యశాల ప్రతిరోజూ సాయంత్రం 6 నుండి 8 గంటల వరకూ పని చేస్తుంది అదివారాలలో మాత్రం ఉదయం 9 నుండి 12 గంటల వరకూ పనిచేస్తుంది

వీరేగాక డాక్టరు పంతుల వరిగా నిర్ణీత దినాలలో వేర్వేరు శాఖలకు సంబంధించిన వ్యాధులకు చికిత్స చేస్తారు.

డాక్టరు పి. జగన్నాథం శిశు విభాగాలలో మానసిక వ్యాధులకు చికిత్స చేస్తారు. డాక్టరు ఎన్. సుధాకర్ రెడ్డి బుధవారాలలో పేగుకు వ్యాధులకూ చికిత్స చేస్తారు డాక్టరు కె. శివశంకరు గురువారాలలో గుండె జబ్బులకు కీళ్ళ నొప్పులు తదితర వ్యాధులకు చికిత్స చేస్తారు డాక్టరు కె. జి. కె. శాస్త్రి మంగళవారాలలో కాన్సర్ తదితర వ్యాధులకు చికిత్స చేస్తారు డాక్టరు కె. వి. సుబ్బారావు సోమవారాలలో శ్వాస కోశ వ్యాధులకు చికిత్స చేస్తారు డాక్టరు వి. వి. పసాద్ శుక్రవారాలలో చర్మ వ్యాధులకు చికిత్స చేస్తారు డాక్టరు పి. సురేంద్రదేవి అదివారాలలో స్త్రీల వ్యాధులకు చికిత్స చేస్తారు.

21న గాంధీభవన్‌లో హరిజన, గిరిజన నాయకుల సమావేశం

హైదరాబాద్, మే 15

రాష్ట్రంలోని హరిజనులు, గిరిజనులు వెనుకబడిన వర్గాల వారి అభివృద్ధికై ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల క్షేత్రాలు ఇంకా ఎదుర్కొంటున్న సమస్యలకు గురించి చర్చించడానికై ఈనెల 21, 22, 23 తేదీలలో మధ్యాహ్నం 3 గంటలకు గాంధీభవన్‌లో హరిజన, గిరిజన వెనుకబడిన వర్గాల శాసన సభ్యులు, కార్యకర్తలు హాజరు కావాలని రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ పరాన కార్యదర్శి శ్రీ పగడ కోటయ్య నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేసారు.

రాష్ట్రంలో బంద్

(1వ పేజీ తరువాయి)

షాపులో పట్టుకు బాలా తక్కువ మంది హాజరయారు వర్క్‌షాపులో మొత్తం 1050 మంది ఉద్యోగులలోనూ 60 మంది మట్టుకే పనిలోకి వచ్చారు.

విశాఖపట్నంలో ఒక్కరేవులో తప్పించి మిగతా అన్ని పరిశ్రమలలోనూ హాజరు మామూలుగా ఉంది

ప్రభుత్వ సెంట్రల్ ప్రెస్‌లో 600 మంది ఉద్యోగులకూ 40 మంది హాజరైనారు.

తపాలా కార్యాలయాలలో మామూలుగా పని

తంతి తపాలా సిబ్బంది నేడు మామూలుగానే పని చేశారు అయితే పలు బోర్డు కేంద్ర ప్రభుత్వోద్యోగులు మధ్యాహ్నం లోపల విరామసమయంలో రైల్వే సిబ్బంది పట్ల సంఘీభావ సూచకంగా ప్రదర్శనలు జరిపారు రైల్వే సిబ్బంది కోర్కెలను న్యాయమైన రీతిలో పరిష్కరించాలని వారు కోరారు ప్రభుత్వ దమన విధానాన్ని ఖండించారు.

టెలిగ్రాఫ్ టెలిఫోన్ విభాగం వారు తమ సిబ్బందిని ఇళ్ళ నుండి ఆఫీసులకు తేర్చడానికి స్వంత ఏర్పాటు చేసుకున్నారు ఎక్స్‌ఛేంజిలలో హాజరు మామూలు రోజులలో మాదిరిగా ఉన్నది.

ధన్యవాదాలు

రైల్వే సిబ్బంది సమ్మె పట్ల సానుభూతిని తెలిపిన కార్మిక వర్గానికి దక్షిణ మధ్య రైల్వే మండల సమన్వయ సమితి కన్వీనర్ శ్రీ ఎ. పి. కె. రెడ్డి ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు

ఎ. పి. టి. యు. సి. కార్యదర్శి డాక్టర్ రాజ్‌బహదూర్ గౌడ్ సమ్మె పిలుపు నందుకుని కార్మిక వర్గం బంద్‌కు అయత్నపడం చేసినందుకు అభినందనలు తెలిపారు.

ఎ. పి. ఎన్. జి. వోస్ హాలులో సమ్మె చేస్తున్న కార్మికుల గ్యాలీ ఒకటి జరిగింది. శ్రీ నరసింహారెడ్డి శ్రీ హెచ్. ఎం. ఎస్. శ్రీ ఎ. వి. కాశీ నందరావు (ఎ. పి. యస్. ఇ. బి.) శ్రీ ఎ. రాములు (ఎ. పి. టి. యు. సి.) శ్రీ తుంగారావు (సి. ఐ. టి. యు.) శ్రీ టి. సత్యనారాయణ (హెచ్. ఎం. ఎస్.) శ్రీ హనుమంతరెడ్డి (ఏ. అండ్ టి.) ఆ సభలో ప్రసంగించారు. సి. ఐ. టి. యు. విజయవుసంచుకుని బంద్‌కు విజయవంతం చేసిన కార్మికులను శ్రీ అహ్మద్ రామ్ అభినందించారు.

విచిత్ర దృశ్యం

ఆర్. టి. సి. సిబ్బంది సమ్మెవల్ల నేడు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రాంగణం లోపలివుంటే రోజూ వచ్చుకుపోయే ప్రయాణీకులతో బస్సులతో కిటకిటలాడే ప్రదేశంలో నేడు పిట్టపురుగుకూడా లేదు. అయితే స్టేషన్‌లో నేడు ఆకస్మికంగా పెరిగింది ఎక్కువ మంది ప్రయాణీకులు బస్సులు లేనందున రైళ్ళపై ఆధారపడినారు. నేడు రైళ్ళ రాకపోకల పరిస్థితి మరింత మెరుగైందని అధికారులు తెలిపారు

విశాఖలో బంద్ వైఫల్యం

విశాఖపట్నంలో బంద్ విజయమైనదని ఇక్కడికి అందిన అధికార సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది. హిందుస్థాన్ నౌకా కర్మాగారంతోసహా అన్ని పరిశ్రమలు మామూలుగా పనిచేయాయి. రేవులో పనికొంత అంతరాయం కలిగింది. పట్టణంలో బస్సు సర్వీసులు యథాప్రకారం నడిచాయి. రిక్షావారు సమ్మె చేశారు.

కొత్తగూడెంలో సింగరేణి కాలరీస్ సిబ్బంది సమ్మెలో పదివేల మంది పనికి హాజరుకాలేదు

నిజామాబాద్

రైల్వే సిబ్బంది పోరాటం పట్ల సంఘీభావసూచకంగా నిజామాబాద్ పట్టణంలో కార్మికులు ఉద్యోగులు నేడు సమ్మె చేసారు.

ఆర్. టి. సి. సిబ్బంది, బ్యాంకుల సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ సిబ్బంది సూపర్ బజార్ సిబ్బంది, గాంధీ గంజ్ సిబ్బంది సమ్మె చేసారు. బ్యాంకు ఉద్యోగులు, హమాలీలు సమ్మె చేసినందువల్ల వ్యాపారం స్తంభించింది. ప్రింటింగ్ ప్రెస్సుల కార్మికులు, చిన్న పరిశ్రమల కార్మికులుకూడా ఈసమ్మెలో పాల్గొన్నారు.

ఆర్. టి. సి. డిపో గేటువద్ద పోలీసు లాఠీఛార్జి చేసిన సంఘటన తప్ప సమ్మె మొత్తంమీద ప్రశాంతంగానూ విజయవంతంగానూ జరిగింది.

మహబూబ్ నగర్

మహబూబ్ నగర్‌లో ఆర్. టి. సి. సిబ్బంది, బ్యాంకుల సిబ్బంది సమ్మె చేసారు.

పూర్ణచంద్రరావు అరెస్టు

పార్వతీపురం సమ్మెను పురస్కరించుకుని విజయవాడ జిల్లా పరిషత్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ కె. పూర్ణచంద్రరావును పోలీసులు ఈరోజుఉదయం నిర్బంధించారు. తనపై అత్యాచారానికి నిరసనగా పూర్ణచంద్రరావు పోలీసు సేవలో నిరాహారదీక్ష ప్రారంభించారు.

విజయవాడ నుండి స్పెషల్ బస్సులు

విజయవాడ, మే 15 (పి.టి.ఐ)

రైల్వే సిబ్బంది సమ్మెవల్ల విజయవాడలో ప్రయాణీకుల రద్దీ బాగా పెరిగినది. రోజుకు అదనంగా 15 వందలమంది ప్రయాణీకులను రవాణా చేయవలసివస్తున్నదని ఆర్. టి. సి. అధికారులు తెల్పారు.

దక్షిణమధ్య రైల్వేలో 166 పాసెంజర్ రైళ్లు

(1వ పేజీ తరువాయి)

పరిమితంగా నడవాయి.

దక్షిణమధ్య రైల్వేలో నిన్న 166 పాసెంజర్ రైళ్లు, 946 గూడ్స్ రైళ్ళు నడవటం అధికారి ప్రతినిధి ఒకరు ఇక్కడ పత్రికావిలేకరులకు తెల్పారు.

693 బొగ్గుబండ్లగనుక 150 సిమెంట్ బండ్లగనుక నడుపుతున్నారు

సిబ్బంది హాజరు కూడా స్వల్పంగా మెరుగుపడినట్లు అధికారి పత్రికా ప్రతినిధి తెల్పారు. సికింద్రాబాద్, విజయవాడ డివిజనలో 90శాతం సిబ్బంది హాజరుకాగా విజయవాడ డివిజన్‌లో 74శాతం మంది హాజరైనారు. షోలాపూర్ డివిజన్‌లో మాత్రం 91మంది పనిలోకివచ్చారు. గుంటూరులో నిన్న 26శాతమంది పనిలోకివచ్చారు. గైర్‌హాజరీ 28శాతానికి తగ్గింది

రాజమండ్రంలో రక్షణ విభాగపుల క్రింద నిర్వహించిన 89మందికి రెండేసి నెలల జైలుశిక్ష విధించినట్లు అధికారప్రతినిధి చెప్పారు.

నిన్న సందర్భంగా అరెస్టయినవారి సంఖ్య 7878 పెరిగింది. ఏ గ్రేడులో 660 మంది రైల్వేఉద్యోగులు 169 మంది ఏ ఆఫీసరుగిరక్షణ దళాలవారు, 158 మంది రక్షణ విభాగపుల క్రింద నిర్వహించినట్లు ఆయన వివరించారు.

రాష్ట్ర రోడ్డురవాణాసంస్థ మొన్న 116 ప్రత్యేక బస్సులను నడిపి, నిన్న 124 అదనపు బస్సులు నడిపింది.

బంద్ కారణంగా బొంబాయి డివిజన్‌లో రైళు నడవని స్థితి

(బొంబాయి, మే 15 పి. టి. ఐ)

నేడు బంద్ కారణంగా మధ్య రైల్వే పశ్చిమ రైల్వే బొంబాయి డివిజన్‌లో గూడ్స్ రైళ్ళు కాని ప్రయాణీకుల రైళ్ళు కాని నడుపలేదు. బొంబాయిలో పరిమితంగా కూడా సబర్బన్ రైళ్ళుకూడా నడుపలేదు

బంద్ కారణంగా బొంబాయి డివిజన్‌లో నేడు రోళ్ళ రాకపోకలు ఉన్నవి ఈ రెండు రైల్వే మండలాలు యాజమాన్యం పరిపాలించినది. పశ్చిమ రైల్వే మాత్రం అహమ్‌దాబాద్ నుండి బొంబాయికి రెండు పాలు వ్యాగనేవను తెప్పించింది. వీటిలో 68 వేల లీటర్ల పాలు వచ్చాయి

ఇగతపురిలో సమ్మె చేస్తున్న రైల్వే సిబ్బంది నూటికినూరుపాళ్ళు నేడు డ్యూటీలో చేరారు.

స్విట్జర్లాండులో కొత్త రాయబారి నియామకపత్రాల సమర్పణ

న్యూఢిల్లీ, మే 15

స్విట్జర్లాండులో భారత రాయబారిగా నియమితులైన శ్రీ అవతార్ సింగ్ తమ అధికార నియామకపత్రాలను ఈనెల 10వ తేదీన స్విట్జర్లాండు ఆధ్యక్షులు శ్రీ వర్నర్ ఎగ్గర్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పసంగిస్తూ శ్రీ అవతార్ సింగ్ ప్రస్తుతం స్విట్జర్లాండు, భారతదేశాల మధ్య వెలకొని ఉన్న స్నేహ సంబంధాలు మున్ముందు మరింత దృఢతరం కావడానికి తాను గట్టిగా కృషి చెయ్యగలనని అన్నారు.

ఐ.ఏ.ఎస్ పరీక్షలలో 503 మంది ఎంపిక

న్యూఢిల్లీ, మే 15

1978 లో నిర్వహించిన ఐ.ఏ.ఎస్. మొదలైన పరీక్షలలో షెడ్యూల్డు కులాలకు చెందిన 26 మందిని షెడ్యూల్డు జాతులకు చెందిన పదిమంది అభ్యర్థులనూ ఐ ఏ ఎస్ ఐ ఎఫ్ ఎస్ ఉద్యోగాలలో నియమించడానికి అర్హులుగా ప్రకటించడం జరిగింది 608 మంది అభ్యర్థులను మౌఖిక పరీక్షకు పిలవగా వీరు ఎన్నిక అయ్యారు.

1978 సెప్టెంబరు-నవంబరులలో నిర్వహించిన పరీక్షలకు 12623 మంది అభ్యర్థులు హాజరు అయ్యారు 1865 మంది ఎన్నిక అయ్యారు ఇంతకుముందు కంటె ఈ సంవత్సరమే ఎక్కువమంది ఈ పరీక్షలకు హాజరు అయ్యారు.

వైజ్ఞానిక శాస్త్రంలో ప్రావీణ్యం కలవారికి ఉపకార వేతనాలు

మౌఖికపరీక్షలు జూన్ నాటికివాయిదా

న్యూఢిల్లీ, మే 15

వైజ్ఞానిక శాస్త్రంలో ప్రత్యేక ప్రావీణ్యం కలవారికి జాతీయ స్కాలర్ షిప్పుల మంజూరుచేయనిమిత్తం అభ్యర్థులను ఎన్నిక చేసేందుకుగాను విద్యా పరిశోధన, శిక్షణ సర్వేక్షణం జాతీయ సంఘం ఈనెలలో నిర్వహించవలసి ఉన్న మౌఖిక పరీక్షలు వాయిదాపడ్డాయి. ఈపరీక్షలు 1974 జూన్ మాసంలో జరగవచ్చును ఈ పరీక్షలు ఎక్కడ, ఎప్పుడు నిర్వహిస్తారో ఆయా అభ్యర్థులకు విడిగా ఎకాయెకిగా ఈసంఘం తెలియచేస్తుంది.

నటుడు రఘురామయ్యకు సత్తుపల్లిలో సన్మానం

సత్తుపల్లి, మే 15

సత్తుపల్లి కళాభారతి అధ్యర్యాన గత వారం ఇక్కడ కె. రఘురామయ్య బృందంవారు, "శ్రీకృష్ణ తులాభారం" నాటకాన్ని ప్రదర్శించారు కళాభారతివారు శ్రీ రఘురామయ్యకు "గానకళానిధి" బిరుదు నిచ్చి సత్కరించారు.

నగరంలో మార్కెట్ ఫీజు హెచ్చింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 15

పండ రూపాయలకు పావలా మాత్రమే ఉన్న మార్కెట్ ఫీజును అర రూపాయకు పెంచారు. ఈ నెల 16వ తేదీ నుండి కొత్త రేటు అమలులోకి వచ్చింది.

మార్కెట్ ఫీజు పాతికగా రెట్టింపు చేసినందుకు చిలర వర్తకుల సంఘం అధ్యక్షుడు శ్రీ టి. జగన్నాథం ఆందోళన వ్యక్తం చేశారు.

నిత్యావసర వస్తువుల ధరలు ఇప్పటికే చాలా పెరిగి ఉన్నాయి. ఇప్పటో తగ్గే సూచనలు లేవు సరికదా ఇదే విధంగా పెరుగుతూ పోయే ప్రమాదం కూడా ఉంది కాబట్టి మార్కెట్ ఫీజు కూడా ఈ విధంగా విచక్షణా రహితంగా పెంచితే సామాన్యుని పై భారం ఇంకా ఎక్కువవుతుంది.

వరసీతులను గమనించి మార్కెట్ ఫీజును తిరిగి పూర్వ స్థాయికి తగ్గించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

షిల్లాంగ్‌లో భూప్రకంపనం

షిల్లాంగ్, మే 15 (పి.టి.ఐ)

షిల్లాంగ్‌లోని పరిసర ప్రాంతాలలోను నేడు ఉదయం భూమి స్వల్పంగా కంపించినది. అస్తినష్టం, ప్రాణనష్టం లేదు.

బి. హెచ్. ఇ. ఎల్ నాటక పోటీల ఫలితాలు

హైదరాబాద్, మే 15

రామచంద్రాపురంలోభారత్ హెవీఎలక్ట్రికల్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన నాటకోత్సవాలకు చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీ ఎ. ఎ. రామన్ ప్రారంభోత్సవం చేశారు క్లబ్ అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. పుట్టన్న ఈ ఉత్సవాలకు అధ్యక్షత వహించారు.

ఈ ఉత్సవాలలో 5 నాటకాలు 11 నాటికలు 12 ఏకపాత్రాభినయ ప్రదర్శనలు జరిగాయి.

నాటక ప్రదర్శనలో ప్రథమ బహుమతి దక్షిణమధ్యరైల్వేలోని ఆంధ్ర లలిత కళా సమితి ప్రదర్శించిన "కురుక్షేత్రం" నాటకానికి లభించింది.

బి. ఎల్. ఇ. ఎల్. లోని కళానిలయం ప్రదర్శించిన "మరో మహాంతోదారో"కు ద్వితీయబహుమతి లభించింది.

నాటికలలో ఆర్.టి.సి. క్రికెటర్స్ క్లబ్ వారు ప్రదర్శించిన "ఆగండికొండెం ఆలోచించండి" ప్రథమ బహుమతి లభించింది. వక్తృత్వపోటీ ఆర్ట్ థియేటర్స్ ప్రదర్శించిన గాంధీపుట్టినదేశమే ఇది" బహుమతి లభించింది.

ప్రదర్శించిన నాటకాలలో వివిధ అంశాలలో ప్రథమ బహుమతులు క్రింది వారికి లభించాయి.

శ్రీయుతులు రామకుమార్ మరో మహాంతోదారో (ఉత్తమ దర్శకుడు) నాగం లక్ష్మణరావు కురుక్షేత్రం (ఉత్తమనటుడు) డి. ఎస్. ప్రసాద్ కురుక్షేత్రం (ఉత్తమ విలన్) బి. శివానందరావు తరంగాలు (ఉత్తమ హాస్య నటుడు) శ్రీమతి కళుంతల మరో మహాంతోదారో (ఉత్తమ నటి) ఎన్. జానకిరామారావు కురుక్షేత్రం (ఉత్తమ రచన) తరంగాలు (ఉత్తమ రంగాలంకరణ)

ఇదిగాక నాటకాలలో మంచి నటన ప్రదర్శించిన క్రింది వారికి ప్రత్యేక బహుమతులు లభించాయి.

శ్రీయుతులు రామకుమార్ (మహాంతోదారో) పి. లక్ష్మయ్య (తరంగాలు) వి. కృష్ణారావు కురుక్షేత్రం)

ప్రదర్శించిన నాటికలలో వివిధ అంశాలలో ప్రథమ బహుమతులు క్రింది వారికి లభించాయి.

శ్రీయుతులు వర ప్రసాద్ గాంధీ పుట్టిన దేశమే ఇది (ఉత్తమ దర్శకుడు) కె. సిద్ధప్ప నాయుడు గాంధీ పుట్టిన దేశమే ఇది ఉత్తమ నటుడు బి. రాజలింగం ఆడుతున్న దర్శిణి (ఉత్తమ విలన్) వి. వెంకటేశ్వరరావు ఆగండి కొండెం ఆలోచించండి (ఉత్తమ హాస్యనటుడు) శ్రీమతి ఎన్. విజయలక్ష్మి పాపలా (ఉత్తమ నటి) డి. ప్రభాకర్ (గాంధీ పుట్టిన దేశమే ఇది (ఉత్తమ రచన ఆగండి కొండెం ఆలోచించండి (ఉత్తమ రంగాలంకరణ)

ఇదిగాక నాటికలలో మంచినటన ప్రదర్శించిన క్రింది వారికి ప్రత్యేక బహుమతులు లభించాయి.

శ్రీయుతులు వి. కందదమోక్ష వ్యాయామపట్టము) శ్రీమతి కళుంతల కళ బి. ఎన్. వి. ఆనంద్ (ఆడుతున్న దర్శిణి) చిరంజీవి శ్రీధర్ (పగటిలో వన్నెలు)

ఏకపాత్రాభినయ పోటీలలో దుర్యోధన పాత్రధారి శ్రీ అన్సార్ అలీఖాన్‌కు ప్రథమ బహుమతి, విరసాంధ్ర కిట్టబొమ్మవగా శ్రీ పి ఎస్ రామప్రసాద్‌కు ద్వితీయ బహుమతి అప్పాజి అనసూయదేవి ప్రదర్శించిన శ్రీ సి. హెచ్ సత్యనారాయణకు తృతీయ బహుమతి లభించాయి.

లలిత సంగీతం పోటీలో ప్రథమ బహుమతి శ్రీ సి. హెచ్. రామచంద్రారెడ్డి, ద్వితీయ బహుమతి శ్రీ కె. ఎన్. ప్రసాద్, తృతీయబహుమతి శ్రీ బి. భీమారావు గెలుచుకున్నారు శ్రీమతి విజయలక్ష్మి శేషయ్య శ్రీ డి. సుబ్రహ్మణ్యం ప్రత్యేక బహుమతులు లభించాయి

బృందగానంపోటీలో ఉప్పలగుప్తం లోని భారతీయ యువజన సంఘం ప్రథమ బహుమతి గెలుచుకున్నది.

శ్రీయుతులు పద్మాల రంగారావు, ఎన్. శ్యామసుందర్, జి. రామకృష్ణారావు ఈ పోటీలలో న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

రైల్వే సమ్మెలో తక్షణ జోక్యానికి అభ్యర్థన

ప్రధానికి ఎన్. జి. గోరే లేఖ

న్యూఢిల్లీ, మే 15 (పి.టి.ఐ)

ప్రభుత్వము రైల్వే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఇంకా కాలయాపన చేయకుండా తక్షణమే ప్రయత్నించవలసి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి సోషలిస్టు నాయకుడు ఎన్. జి. గోరే అభ్యర్థించారు.

ఆయన ఈ నెల 13వ ప్రధానికి రాసిన లేఖలో రోజులు గడుస్తున్నకొద్దీ పాత సమస్యలకు తోడుగా మరికొన్ని కొత్త సమస్యలు తయారవుతున్నవని రైల్వే ఉద్యోగులపై కక్ష పొడిచిన రోజు రోజుకూ పెరుగుతున్నదని పేర్కొన్నారు.

బోనస్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులతో సమాన వేతనాలనే రైల్వే ఉద్యోగుల కోర్కెలను ప్రస్తావిస్తూ ప్రభుత్వ రంగ పరిశ్రమలలో ఉత్పత్తి హెచ్చింపు అనేది అపూర్వమైన విషయమని రైల్వే ఉద్యోగులు ఉత్పత్తిని హెచ్చింపజేయడానికి తగు నిదర్శనాలన్నాయి కాబట్టి బోనస్ వేతనాలలో సమానత్వం అనే కోర్కెలను ప్రభుత్వం ఉదారంగా పరిశీలించవచ్చని ఈ రెండు కోర్కెలను పరిశీలిస్తామని హామీ ప్రాయంగా తెలిపితే సత్ఫలితాలు ఉంటాయని గోరే అభిప్రాయపడినారు.

ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ ఉద్యోగులు 20 మంది తొలగింపు

మద్రాసు, మే 15 (పి.టి.ఐ.)

ఇక్కడి ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ ప్రతి వారం సమ్మె సందర్భంగా మూడు నెలల కిందట విధించబడిన ఆ ఫ్యాక్టరీ ఉద్యోగులు ఇరవైమంది ఉద్యోగాల నుండి తొలగించారు.

సమ్మె చేస్తున్న పనివారలు మిగతా సిబ్బందిని పేరిస్తున్నప్పటికీ నేడు డ్యూటికి హాజరయినవారి సం

అచ్చంపేట తాలూకాలో బావుల త్రవ్వకం పూర్తి చేయించాలని విజ్ఞప్తి

నిర్మాణ కార్యకర్తల సదస్సు తీర్మానం

నాగర్‌కర్నూలు, మే 15

అచ్చంపేట తాలూకాలో, కరువు నివారణ పథకాల క్రింద ప్రారంభించిన మంచి నీటి బావుల త్రవ్వకం పనులను వెంటనే పూర్తి చేయించడానికి చర్యలు తీసుకోవాలని ఇటీవల జరిగిన తాలూకా నిర్మాణ కార్యకర్తల సదస్సు ఒక తీర్మానంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది

కొండ ప్రాంతమైన ఈ తాలూకాలో నీటి యెద్దడి తీవ్రంగా ఉన్న దృష్ట్యా నేగాక, పగలంతా త్రవ్వకం అవిచ్ఛేదనందుకు పశువులు, పిల్లలు గోతులలో పడి ప్రమాదం పాలు కావడం కూడా జరుగుతున్నదని వారు తీర్మానంలో పేర్కొన్నారు

వెలువడిన తరంగం బాలబాలికల విద్యాభ్యాసం అవసరాల దృష్ట్యా జరిగితే హాస్టలను ఏర్పాటు చేయాలని మరో తీర్మానంలో పేర్కొన్నారు.

కడచిన సంవత్సరం ప్రారంభించిన గొట్టపు బావులకు అవసరమైన మరమ్మతులు చేయించాలని సదస్సు కోరింది.

గిరిజన సంబంధమైన కొన్ని నిబంధనలను తగు విధంగా సడలించి, ప్రభుత్వ భూములను సాగు చేసుకొంటున్న హరిజనులకు పట్టాలు ఇప్పించడానికి అధికారులు ప్రయత్నించాలని మరో తీర్మానం చేసారు

గుండెజబ్బుకు మూత్రం నుండి తయారుచేసిన కొత్త ఔషధం

చికాగో, మే 15 (యు పి ఐ)

మనిషి మూత్రంనుండి తయారుచేసిన ఒకమందు గుండెపోటు జబ్బుల చికిత్సలో బాగా ఉపయోగపడుతున్నట్టు ఎడి బాటర్ అన్నత్రి మెడికల్ డైరెక్టరు చీఫ్‌సర్జను జక్ డాక్టర్ మారిస్ ఎస్ వజెల్ నిన్న ప్రకటించారు.

ఈ మందు ఉపయోగంద్వారా ఇంత వరకూ ప్రయోగాత్మకంగా మాత్రమే తయారుచేస్తున్న దీని కార్యోత్పత్తి పెంచడానికిగాను పెద్దస్థాయిలో ఉత్పత్తి చేయడానికిగాను ప్రభుత్వాన్ని అనుమతి కోరనున్నట్టు ఆయన తెలియజేసారు.

ఈ మందుకు "యూరోకినేస్" అని పేరు పెట్టారు బ్యాధికనివారణగానే ఈ మందును వాడితే గుండె రక్త నాళాలలో గడకట్టిన రక్తాన్ని తరిగిస్తుంది. ప్రాణాలు కాపాడుటలో ఈ మందు కొత్త శకాన్ని ప్రారంభిస్తుందని డాక్టర్ వజెల్ వివరించారు. గుండెజబ్బుల్ని ఈమందు నయంచేస్తుందని తాము అనడంలేదనీ రక్తనాళాలలో ప్రసరణకు మాత్రమే ఇది తోడ్పడుతుందని ఆయన వివరించారు ఈ మందు శుద్ధమైనదీ, నిరపాయకరమైనదీ అనికూడా ఆయన వివరించారు. రక్తం గడ్డకట్టిన 84 మందిరోగులలో ఒకరికి తప్ప మిగతా విధానాలకు దుష్ఫలితాలేమీ తలగలేదని ఆయనచెప్పారు. 81 మంది గుండెజబ్బు రోగులలో 27మందికి యూరోకినేస్ మందువాడారు. ఇందులో ఒకరే మరణించారు. ఇంకొకరకమైన మందునువాడిన 27 మంది రోగులలో 10 మంది మరణించారు. మిగతా 27 మందికి సాధారణ పద్ధతిలో చికిత్సచేసారు. వీరిలో ఆరుగురు మరణించారు.

కాశ్మీర్‌పై పాకిస్తాన్‌కు చైనామద్దతు

సంయుక్తప్రకటనలో వెల్లడి

న్యూఢిల్లి, మే 15 (పి.టి.ఐ)

భారత ఉపఖండంలోని దేశాల పరస్పర సంబంధాలు మెరుగుపడటానికి తోడ్పడిన ఇటీవల పరిణామాలపై చైనా పాకిస్తాన్‌లు హర్షాన్ని వ్యక్తం చేశాయని టోక్యో నాలుగు రోజుల చైనా సందర్శనను పురస్కరించుకొని పెకింగ్ ఇస్లామాబాద్‌లనుండి విన్న మొదటిసారి సంయుక్త ప్రకటనపై పాకిస్తాన్ రేడియో వ్యాఖ్యానించినది.

రాజ్యవిస్తరణ దురాక్రమణ శక్తులపట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని ఈ రెండు దేశాలు సంయుక్తప్రకటనలో వివరించాయి.

సమానత్వం పరస్పర సార్వభౌమత్వ పరస్పర గౌరవింపడం అనే సూత్రాల ప్రాతిపదికగా ఈ ఉపఖండంలోని దేశాలు సత్సంబంధాలతో ఉండగలవనే విశ్వాసాన్ని యీ సంయుక్త ప్రకటనలో వ్యక్తం చేశారు.

పాకిస్తాన్ స్వాతంత్ర్యాన్ని సమగ్రతనూ రక్షించుకొనడాన్ని బలపరుస్తున్నదే కాశ్మీరు ప్రజల స్వయం నిర్ణయాధికారానికై జరిపే పోరాటాన్ని చైనా బలపరచగలదని చైనీస్ ప్రధాని పునరుద్ఘాటించినట్టు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

జీర్ణరోగముల చికిత్సా క్షేత్రము

శ్రీ పురుషులకు శుభసూచన. పెండ్లికన్న ముందు లేక పెండ్లి తరువాత పేకు సంభవించిన వరములు బలహీనత లేక అంటువ్యాధులు గమనించి శ్రీడా॥ దేశ్‌ముఖ్ ఎల్ ఎం ఎస్‌ను సంప్రదించండి. పూర్తి యౌవన మంపద పొందండి: వరములు బలహీనతకు ఎలక్ట్రిక్ మిషనులతో చికిత్స చేయబడును. సమయం: ఉదయం 9-00 నుండి 1-00 వరకు సాయంత్రం 4-00 నుండి 8-30 గంటలవరకు

రూప్ క్లినిక్

శివపాడ్ టాకీస్ ప్రక్కన, మొదటిఅంతస్తు సుల్తాన్‌బజార్ రోడ్ హైదరాబాదు. ఆం. ప్ర. గమనిక: ఆదివారంకూడా తెరచియుండును

సూర్యరశ్మినుండి చౌకగా విద్యుత్

న్యూయార్క్, మే 15 (ఎ ఎస్ పి)

సూర్యరశ్మినుండి చౌకగా విద్యుత్తును ఉత్పత్తిచేయడం మరో 15 సంవత్సరాలలో సాధ్యమౌతుంది ఒక కలోరాటు ఎన్నుపట్టకుండా ఉత్పాదనచేసే సౌర విద్యుత్ మూలాలను తయారుచేయడానికి ఇప్పటివరకు ప్రకారం 20 వేల డాలరునుండి లక్షడాలర్లవరకు అవుతుంది కాని ఇకముందు రూపొందే కొందపద్ధతులద్వారా 500 డాలర్లకే వాటిని తయారుచేయవచ్చు. ఇంత కాలంగా నోరుపడిపోరవల సందర్భములో మాత్రమే అత్యంత వ్యయ ప్రయాసలతోకూడిన ఈ సౌర విద్యుత్ మూలాలను వాడుతున్నారు ఇకముందు వీటిని చౌకగా తయారుచేసే అవకాశాలు ఉన్న దృష్ట్యా ఇళ్ళలోనూ, వ్యాపార సంస్థలలోనూ కూడా ఈ రకమైన విద్యుత్ మూలాలను వాడవచ్చు

నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా) నేషనల్ సైన్స్ ఫౌండేషన్లు ఇందుకు సంబంధించిన పరిశోధనా కృషినిర్వహిస్తున్నాయి

హోటళ్ళలో ధరల తగ్గింపునకు విజ్ఞప్తి

హైదరాబాద్, మే 15

తెలంగాణా పౌరా పార్టీ అధ్యక్షుడు శ్రీ యం సురేశ్‌బాబు, కార్యదర్శి శ్రీ వై రామకృష్ణ సంయుక్త కార్యదర్శి శ్రీ పి రాధాకృష్ణ ఇటీవల హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ కె ఎస్. ఆర్ మూర్తిని కలుసుకొని ఆంధ్రవగరాలలోని హోటళ్లలో కాఫీ, టీ, తిను బండారముల ధరలు 80 శాతం తగ్గించేటు చూడాలని కోరుతూ ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

హోటల్ యజమానులకు కాఫీ, టీ, తినుబండారముపై 60 శాతం వరకులాభం వస్తుందనీ అది చాలక ధరలు ఇంకా పెంచడం అన్యాయమనీ వారన్నారు.

హోటళ్లలో ధరల తగ్గింపు ప్రభుత్వ పరంగా సాధ్యంకాని పక్షంలో ఈ నెల 16 నుండి జంట నగరాలలోని హోటళ్ల వద్ద సచివాలయం వద్ద కలెక్టరు కార్యాలయం వద్ద నిరాహార దీక్షలు ప్రారంభిస్తామని వారా విజ్ఞాపన పత్రంలో తెలియ జేశారు.

గెరిల్లాల విడుదల కోరుతూ 90 మంది బాలల అపహరణ

టెల్‌అవీవ్, మే 15 (ఎ.ఎస్ పి)

ఇజ్రాయిల్‌లోని ఒక గ్రామ పాఠశాలలో నిద్రపోతున్న 90 మంది బాలలను పాలస్తీనా గెరిల్లాలు నేడు అపహరించారు. భారత కాలమానం ప్రకారం నేటి రాత్రి 9.30 లోగా ఇజ్రాయిల్ జైళ్ళలో ఉన్న ఇరవై మంది పాలస్తీనా గెరిల్లాలను విడుదల చేయకపోతే యీబాలలను తంపివేయ గలమని గెరిలాలు బెదిరించారు.

బాలలను అపహరించడానికి ముందు గెరిల్లాలు కార్యాలయ రథమును తారి ఇద్దరు పిల్లలను చంపారు. పశికందులను వదలి వెళ్ళిపోయారు.

ఇజ్రాయిల్ అంగీకారం

20 మంది గెరిల్లాలను విడుదల చేసి, 90 మంది బాలలను విడిపించుకోవడానికి ఇజ్రాయిల్ ప్రభుత్వం అంగీకరించినట్టు టెల్ అవీవ్‌లో నేటి సాయంత్రం ప్రకటించారు.

అర్జెంటీనాకు రసాయనాల ఎగుమతి అవకాశాలు

న్యూఢిల్లి, మే 15

పారిశ్రామిక రసాయనాలు, మందులు, సబ్బులు ఎగుమతుల అభివృద్ధి మండలి ప్రతినిధివర్గం అర్జెంటీనాకు మనరసాయన పరిశ్రమ ఉత్పత్తులు ఎగుమతులను పెంచడానికి గల అవకాశాలను పరిశీలించేందుకు ఈనెల 6వ తేదీనుంచి 9వ తేదీవరకు బ్యూనస్‌ఐర్స్ సందర్శించింది మనదేశం నుండిరసాయనాలు దిగుమతిచేసుకొంటున్న వ్యాపారస్తులను, రసాయనాల దళారులను ఈ ప్రతినిధివర్గం సభ్యులు కలుసుకొన్నారు మనదేశంనుండి రసాయనాలు కొనగోలు చేయడంపట్ల వీరు మంచి అనక్తి కనపరిచారు.

ఈనెల 9వ తేదీన భారత ప్రతినిధి వర్గం సభ్యులు పత్రికావిలేకరుల గోష్ఠిలో పసంగించారు. భారత అరిటిలా దేశాల మధ్య రసాయనాలు, సాంకేతిక, రంగాలలో సహకారానికిగల అవకాశాలనుభారత రాయబారి శ్రీ మదన్‌మోహన్ ఖురానా ఈ సమావేశంలో వివరించారు. భారతదేశంలో రసాయనాల తయారీ పరిశ్రమ సాధించిన అభివృద్ధి గురించి, ఈ పరిశ్రమ ఎగుమతి పాటవం గురించి పత్రికా విలేకరులు అడిగిన ప్రశ్నలకు భారత ప్రతినిధివర్గం నాయకులు శ్రీ దినేష్ ఝుంజేరీ సమాధానం చెప్పారు

భారతదేశంలోని మందులరసాయనాల తయారీ పరిశ్రమల అభివృద్ధిని వివరించి డాక్యుమెంటరీ చిత్రాలు రెండింటినిఈసమావేశంలో ప్రదర్శించారు.

సికింద్రాబాద్‌లో పట్టణ సమాజాభివృద్ధి కార్యక్రమాల అమలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, మే 15

సికిందరాబాద్‌లోని బోయిగూడా బన్సీలాల్‌పేట బాలసీ లోకపూర్, పద్మారావునగర్, దిల్కుషాగూడా, సీతాఫల్ మండి, ఉప్పర్ టిప్పీ శ్రీనివాసనగర్ కాలనీ, కాయితాబాగూడా మహమ్మదీగూడా, సంజీవపురం, కొత్త అశోక్‌నగర్ అండర్ పేటమొదలయిన అరు. పదకొండు వార్డు ప్రాంతాలలో పట్టణ సమాజాభివృద్ధి కార్యక్రమాలను అమలు జరుపుతారు

నగర కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ కె సుబ్రహ్మణ్యం అర్బన్ కమ్యూనిటీ పాజెక్టు రిప్యూటీ పాజెక్టు ఆఫీసర్ శ్రీరామారావుకు ఇదుకు సంబంధించిన ఉత్తర్వులు ఇచ్చారు

ఈ కార్యక్రమంలో భాగంగా లక్ష్మీ సంక్షేమ సంఘాలు, యూత్ క్లబ్‌లు మహిళా మండలాలు చిన్న పిల్లల పాఠశాలలు, ఏర్పాటు చేస్తారు ఉపాధికల్పనికు ఉపయోగించే టెస్ట్ రైటింగ్, ఆటో రిక్షా డ్రైవింగ్, కార్ డ్రైవింగ్ మొదలయిన వృత్తి శిక్షణలుకూడా ఇస్తారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాలకు 60 వేల రూపాయలు కేటాయించింది కార్పొరేషనికూడా ఇంతకు సమానమైన మొత్తాన్ని భరిస్తుంది.

రాష్ట్రంలో కొత్తగా 9 కంపెనీలు నమోదు

హైదరాబాద్, మే 15

గడచిన ఏప్రిల్ నెలలో అందుపడేకలో కొత్తగా తొమ్మిది కంపెనీలు నమోదయ్యాయి ఈ కంపెనీల అధీకృత మొత్తం పెట్టిన బాటా మూలధనం కోటి 20 లక్షల రూపాయలు

ఈ కంపెనీలలో ఒకటి పబ్లిక్‌లిమిటెడ్ కంపెనీ మిగిలిన ఎనిమిది ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలు ఈ తొమ్మిదింటిలో ఆంధ్ర ప్రదేశ్ టెక్స్‌టైల్స్ లిమిటెడ్ అనే కంపెనీ రాజా పెద్దదు, కోటి రూపాయలు అనుమతించిన బాటా మూలధనంతో ఈ కంపెనీ నమోదైంది ఇది తోళ్ళ వ్యాపారం చేస్తుంది

సమీక్షా మాసంలో ఒక ప్రైవేటుకంపెనీ మూతపడింది 1968లో కంపెనీ చట్టం నిబంధనలు ఉల్లంఘించిన కంపెనీలు, వాటి అధికారులపై ఎనిమిది అభియోగాలు తీసుకొనివచ్చారు. నిబంధనలలోఉన్న అన్ని అభియోగాలపై తీర్పులిచ్చారు వేర్వేరు నేరస్థులకు రూ 950/-ల మేరకు జరిమానాలు విధించారు.

మేడిచల్ సమితిలో ఎరువుల పంపిణీ కమిటీల ఏర్పాటు

మేడిచల్, మే 15

మేడిచల్ పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం ఇటీవల సమితి అధ్యక్షుడు శ్రీ కె వీరారెడ్డి అధ్యక్షతన జరిగింది

ఉపసమితి సర్పంచ్ శ్రీ లక్ష్మణరావు, తుక్కాపల్లి బొల్లారం సర్పంచ్ శ్రీ రామచంద్రారెడ్డి సమితి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

సమితిస్థాయిలో, గ్రామాల స్థాయిలోనూ ఏర్పాటు చేసిన ఎరువుల పంపిణీ కమిటీలను ఈ సమావేశం ఆమోదించింది

మేడిచల్ జూనియర్ కాలేజీలో వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య పెరిగేటట్టు చూడాలని సమితి అధ్యక్షుడు, సభ్యులు విజ్ఞప్తి చేశారు

బదిలీ అయిన బి డి వో శ్రీ రాజారెడ్డి సమితి చేసిన సేవలను ఈ సమావేశం పశంసించింది.

రైల్వేసిబ్బంది కోర్కెలకు రేడియోస్టాఫ్ ఆఫిస్టుల సంఘం మద్దతు

న్యూఢిల్లి, మే 15 (పి.టి.ఐ)

బోనస్‌కోసం రైల్వే ఉద్యోగుల కోర్కెలకు ఆకాశవాణి స్టాఫ్ ఆఫిస్టుల సంఘం పూర్తి మద్దతు ప్రకటించింది ఆకాశవాణి ఉద్యోగులకుకూడా బోనస్ చెల్లించాలని కోరినది.

రైల్వేలు లాభాలు ఆర్జిస్తున్న పరిశ్రమ కాబట్టి బోనస్‌కై రైల్వే సిబ్బంది కోర్కెలు న్యాయమైనవనీ, ఆకాశవాణి స్టాఫ్ ఆఫిస్టుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఆలోక్ బాజ్‌పాయ్ నిన్న ఒక ప్రకటనలో చెప్పారు. ఇప్పుడు ఆకాశవాణిలోనూ దూరదర్శన్ ప్రకటనల ప్రసారం ద్వారా లాభాలు ఆర్జిస్తున్నదని ఆయన అన్నారు

కరువుభత్యం పొగిస్తున్న ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలను అణచివేయడానికి ప్రభుత్వం అనుసరిస్తున్న పద్ధతులను తీవ్రంగా విరిసిస్తూ అరెస్టుచేసిఉన్న రైల్వే సిబ్బంది బాయుకులను విడుదలచేసి, చర్చలు తిరిగి ప్రారంభించడానికి ప్రభుత్వం దర్శకు గౌరవకరంగా ఆ ప్రకటనలో అభిప్రాయం వెలిబుచ్చారు.

అధిక రక్తపుపోటువల్ల చౌఎన్‌లై అస్వస్థత

పెకింగ్, మే 15 (ఎ ఎస్ పి)

చైనా ప్రధాని చౌఎన్‌లై అధిక రక్తపుపోటుతో అస్వస్థులుగా ఉన్నారనీ, ఆయన ఎక్కువగా తిరగకూడదని డాక్టర్లు సలహా ఇచ్చారనీ ఇక్కడ దౌత్యవర్గాలవారు తెలియజేశారు.

పెకింగ్ పర్యటనను పూర్తిచేసుకొన్న పాకిస్తాన్ ప్రతినిధివర్గంతో ఈ వర్గాలవారు మాట్లాడారు ఇటీ చౌఎన్‌లై అనారోగ్య కారణం చైనీస్ వర్గాలవారు ఇంతవరకు దృవపరచలేదు

వయోభారంవల్ల చౌఎన్‌లై నలతగా ఉన్నారని మట్టుకే ఇంతకుముందు చైనీస్ వర్గాలవారు ప్రకటించారు. చౌ వయస్సు 78 సంవత్సరాలు.

చౌఎన్‌లై రక్తపుపోటు వ్యాధిని గురించి ఒక పత్రికేతర విలేకరి అడిగారు. "మీకు ఆయన చాలా వయస్సు వచ్చినప్పుడు తెలుస్తుంది" అని చైనీస్ అధికారులు సమాధానం చెప్పారు.

ఇటీవలి కాలంలో చౌఎన్‌లైని కలుసుకున్నవారులుకూడా ఆయన ఆరోగ్యాన్ని గురించి ఇంచుమించు ఇదేవిధమయిన సమాచారం తెలియజేశారు. ఎక్కువ వత్తిడి ప్రదేశాలకు వెళ్లవద్దని చౌఎన్‌లైకి డాక్టరు సలహా ఇచ్చినట్టు వారు చెప్పారు రక్తపుపోటు ఎక్కువగాఉండటమే ఈ సలహాకు కారణమని భావిస్తున్నాడు.

చెత్తప్రోగులో దొరికిన పచ్చల స్వర్ణహారం

బెంగుళూరు, మే 15 (పి.టి.ఐ)

విరుపేద వృద్ధురాలు ఒకరికి ఇళ్ళకొడ్డ చెత్తప్రోగులో వజ్రాలు పొదిగిన ఒక స్వర్ణహారం దొరికింది హారం యాభైమంది కోసం పోలీసులు అన్వేషిస్తున్నారు.

వృద్ధురాలు తనకు దొరికిన అతరబాన్ని, తాకట్టుపెట్టుకొని డబ్బుఇచ్చే ఒక వ్యాపారస్తుడి దగ్గరికి వెళ్ళింది అతడు వందరూపాయలు ఇవ్వజూపాడు అంతకంటే ఎక్కువ రావచ్చునని అతడి వృద్ధురాలు బేరం పెంచింది వ్యాపారస్తుడు అంతకంటె ఎక్కువ ఇవ్వన టూ, పోలీసులకు అప్పజెప్పుతానని బెదరించాడు వృద్ధురాలు కోపాలు పెట్టింది దానితో అక్కడ జరిగిన సంభాషణ వృద్ధురాలనీ, వ్యాపారస్తుడనీ పోలీసులకు అప్పగించారు

స్వర్ణహారం విలువ 40వేల రూపాయలదాకా ఉండవచ్చునని, పోలీసు యజమాని కోసం వెతుకుతున్నామనీ పోలీస్ కమిషనర్ శ్రీ ఎమ్. ఎల్ రంగనాథన్ విలేకరులకు రాత్రి ఏ.టి.ఐ విలేకరికి చెప్పారు.

సంజీవయ్య ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

హైదరాబాద్, మే 15

స్వర్గీయుడు జీవయ్యగారి జన్మదినోత్సవ సందర్భంగా ఈనెల 11వ తారీఖు సాహిత్య అకాడమీ ఆవరణలో కేంద్ర పభుత్వ సమాచార ప్రసారశాఖ శ్రీ జి వెంకటస్వామి "సంజీవయ్య ప్రత్యేకసంచికను" ఆవిష్కరించారు. ఈ సందర్భంలో ఆయన పరిగణనూ "సంజీవయ్య రాజకీయాలో సత్పురుషులకు శ్రీకారుపుష్పలను కూడా ఆకర్షించేటట్టుగాను మంచితనాల బాట ఇలాటి ప్రత్యేకసంచికద్వారా వారి జీవితమూల పద్ధతు చక్కగా తెలుసుకొనవచ్చు" అన్నారు

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ ఎన్. వరాహనరసింహారెడ్డి సభకు అధ్యక్షత వహించారు ఆయన మాట్లాడుతూ శ్రీ సంజీవయ్య మంత్రులకు బాలసహాయకారిగా వుండేవారు దేశంలోని గణనీయమైన వ్యక్తులలో వీరొకరు ఆయన జ్ఞాపకార్థం ఇటువంటి సభ జరగడం గణనీయమన్నారు

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అధ్యక్షులు శ్రీ దేవులపల్లి రామానుజరావు మాట్లాడుతూ "శ్రీ సంజీవయ్య రాసిన కవితలను ఒక పుస్తకంగా ప్రచురించాలి సంజీవయ్య జీవిత చరిత్రను కూడ ప్రచురించాలి" అన్నారు

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులైన శ్రీ జె వీరాస్వామి శ్రీ సంజీవయ్య పరిపాలనాధ్యక్షతను కొనియాడారు

ఈ సమావేశ కార్యక్రమాలకు శ్రీ పొట్టి సూరి సాంబశివరావు శ్రీ సంజీవయ్య జన్మదినోత్సవానికి ముందు జరిగిన కార్యక్రమములను వివరిస్తూ "వేద యువతరం శ్రీ సంజీవయ్య అడుగుజాడలలో నడుచుకొనుటకు యిలాటి పత్రికలు ఆదుపడుతుంటాయి." అన్నారు

శ్రీ వి. జక్రపాణి వందన సమర్పణ చేస్తూ "హైదరాబాదులో స్థాపించబోవుకేంద్ర విశ్వవిద్యాలయమును శ్రీ సంజీవయ్య పేరుమీద సాధించాలి" అని ప్రతిపాదించారు ఈ ప్రతిపాదనను సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

KOHINOOR
ARE BEST IN INDIA
opp ZAMARRUD MAHAL
abid road, hyderabad
ph. 37778, fac. 45800

హైదరాబాదు చిక్కడపల్లిలోని
రమేష్ టెక్స్‌టైల్స్ వారు
అంత స్వల్ప ధరలకు ఎలా
విక్రయించ కలుగుతున్నారు?
హైదరాబాదు మే 14
"అది అసాధ్యం" అన్నారు మా బాగా దారు. అంత నాణ్యమైన వస్త్రాలను స్వల్ప ధరలకు విక్రయిస్తున్నారంటే వారు నష్టపోతున్నారు. కాని అది నిజమే! అంత స్వల్పధరలకు నాణ్యమైన వస్త్రాలను ఎలా అమ్మగలుగుతున్నారో అర్థంకాక పడవలసిన విషయమే!
మా మేనేజర్ శ్రీయుత కె దండ్ ముఖ్యంగా దగువ మూడు కారణాలవల్ల అంత స్వల్ప ధరకు విక్రయించ గలుగుతున్నామని బాగా వార్తాందరికీ తెలియజేశారు
ఒకటి:- మేము లాభాలలో ఒకే లాభాలు కొంటాము
రెండు మేము డబ్బు దాచుకొంటాము అలా కొనుటవల్ల అనవసరపు రాక్షసం తగ్గింపు అవుతుంది
మూడు:- మేము తక్కువ లాభాలే ఆశిస్తాము
ఈ మూడు కారణాలవల్ల మేము అలా విక్రయించగలుగుతున్నామని శ్రీ దండ్ వారు వార్తాదారులకు తెలియజేశారు. అదే మా యజమాన్యపు తగ్గింపు అమ్మకమని వారు తెలియ జేశారు.

టన్నుల టకు అమోదించి
సీల వేయబడిన టెండర్లు
తేదీ ఉదయం 11-00 గంటలలోగా ఈ కార్యాలయమునకు చేరునటు కోరబడుచున్నవి. సీలువేయబడిన టెండరు అదే రోజున మధ్యాహ్నం 3.00 గంటలకు హాజరయ్యే టెండరుదారుల సమక్షంలో తెరువబడును
జి ఐ వార్పర్ వైర్ 12×14 జి ఇష్టయ్ 4) 10 సె. మీటరులో వార్పర్ పై స్పెసిఫికేషన్ వార్పర్ వైర్‌ను పత్ర పరా చేయుటకు అభిలషించే అధికృత కంపెనీలు వరంగల్‌కు సరఫరా చేయుటకు టన్ను ఒకటికి రేటును పేర్కొనాలి.
టెండరు రు 5000/- ఐదు వేల రూపాయలు మాత్రమే టెండరుతో పాటు డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, వరంగల్ పేరుతో దిల్లీచునట్లుగా సేల్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు హన్మకొండ బ్రాంచిలో డిమాండ్ డ్రాఫ్టు దిల్లీచాలి.
టెండరు ఏ ఇతర వివరములకు పేర్కొనవారు. మరియు వివరములకై ఫోన్ చేసే టెండర్లు తిరస్కరించబడును.
గెలుపొందిన టెండరుకు డిమాండ్ డ్రాఫ్టు అడిరోజున వాపసు చేయబడును.
పూర్తి క్వాంటిటీ వార్పర్ వైర్ పత్ర పరా 1974 మే నెం అంతర్లో పూర్తి చ్యారి
సం/- డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్
వరంగల్ నార్త్, వరంగల్
(DIPR & T-152/74)

పెండ్లి కుమార్తెల ఊహాప్రపంచం!
ప్రత్యేకించబడిన గొప్ప శ్రేణిలో
బనారసు * కంచి * గద్వాల మరియు ఇతరరకాల చీరెలు
ఇంకా సూటింగులు మరియు షర్టింగులు లభిస్తాయి.
విచ్చేయండి!
జి. మల్లయ్య
వత్తర్‌గట్టి, మసీదువెనక. హైదరాబాదు.
ఫోన్: 48704

వివాహాది శుభకార్యములకు
విచ్చేయండి!
అద్భుత రకాల ఆకర్షణీయమైన అధునాతన చీరెలు, పావడాలు


జనరల్ బజార్ - సికిందరాబాద్, ఫోన్: 73548
స్పెషలిస్టులు:-
బనారసు * కంచి * ధర్మవరం * బెంగుళూరు * అర్నీ
పోచంపల్లి ప్యూర్ సిల్కు చీరెలు
ఇంకా కాటన్ ప్రింటెడ్ చీరెలు

అందమైన రకాలలో
పెళ్లి సూటింగులు
అన్నిటికన్నా అత్యుత్తమమైనది
ప్రముఖ మిల్లులలో పేరెన్నికగన్నవి
TEREX
Shopping Centre
అబిడ్స్ రోడ్,
హైదరాబాద్,
ఫోన్, 58092.

బియ్యం రవాణాపై ఆంక్షల రద్దు కూడదని చిల్లర వర్తకుల విజ్ఞప్తి

హైదరాబాద్, మే 15

స్వాధీనపరుచు ఒత్తిడికిలోనై రాష్ట్రంలో బియ్యం రవాణాపైగల ఆంక్షలను రద్దు చేయరాదని చిల్లరవర్తకుల సంఘం అధ్యక్షుడు శ్రీ టి. జగన్నాథం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రైల్వేసిబ్బంది సమ్మెవల్ల నిత్యావసర వస్తువుల కొరత ఏర్పడడాన్ని సాకుగా తీసుకొని రాష్ట్రంలోని వివిధ మండలాల మధ్య బియ్యం రవాణాపైగల ఆంక్షలు రద్దుచేసి స్వేచ్ఛావ్యాపారానికి అనుమతించాలని ధాన్యం దోపుడివర్తకుల సంఘం ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తిపై వ్యాఖ్యానిస్తూ ఆయన పై విధంగా కోరారు.

ఎగుమతులు అనుమతించడంవల్ల ఇప్పటికే బియ్యం ధరలు అశాంతాన్నుంటుతున్నదనిపేర్కొంటూ గత వారంరోజులలో బియ్యం ధర క్వింటాలుకు ఇరవైరూపాయలు పెరిగిపోవడాన్ని దీనికి ఉదాహరణగా పేర్కొన్నారు.

రైల్వే సమ్మెవంటి అత్యాకస్మిక ప్రతిస్పందనలకు తూటి ప్రభుత్వం బెదరిపోకుండా, ప్రగతిశీలమైన తన విధానాలను ప్రభుత్వం మార్చుకోదని బియ్యం రవాణాపై గల ఆంక్షలను రద్దుచేయబడవని చిల్లర వర్తకుల సంఘం ఆశిస్తున్నదని శ్రీ జగన్నాథం ఒక ప్రకటనలో అన్నారు.

జూన్ నెలకు 2 లక్షల 80 వేల టన్నుల చక్కెర విడుదల

న్యూఢిల్లి, మే 15

1974 జూన్ మాసం నిమిత్తం రెండు లక్షల 80 వేల టన్నుల చక్కెర విడుదల చెయ్యాలని భారత ప్రభుత్వం ఆదేశించింది ఇందుకు ఎకా 90 వేల టన్నుల చక్కెర ప్రభుత్వం నిర్ణయించిన ధరకు అమ్మడానికి 90 వేల టన్నుల చక్కెర స్వేచ్ఛా విపణిలో అమ్మడానికి ఉద్దేశించబడింది

వివాహం

సికిందరాబాద్‌లోని ఆలంగర్త బావి పొంతంలోని బక్కమరి రామయ్య దంపతులు తమ తృతీయ కుమార్తె చి॥ సౌ॥ కళావతి కి. శే. గుమ్మడి భాగయ్యగారి మనుమడు చి॥ పద్మారావుకు ఇచ్చి ఈ నెల 18 వ ఉదయం 10.38 గంటలకు తమ గృహం వద్ద వివాహం జరిపించారు పలువురు బంధుమిత్రులు ఈ ఉత్సవానికి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

విజయవాడలో తపాలా కార్యాలయంవద్ద ప్రదర్శనలు

విజయవాడ, మే 15 (పి.టి.ఐ)

జక్కంగ్‌హామ్ పోస్టాఫీసు ఎదుట వేలాది ఉద్యోగులు వందమంది ప్రదర్శనలుచేసి, తపాలాసిబ్బంది ఉత్తరాలు బట్వాడాకు తీసుకువెళ్ళకుండా అడ్డుకొందడానికి పయత్నించారు. బస్తీ ప్రదర్శకులను ఉద్యోగ అక్కడినుండి పంపివేసారు. ఉత్తరాల బట్వాడా కొనసాగింది.

ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ ఫర్ ది సెమి-అరిడ్ ట్రాపిక్స్

1-11-256, బేగంపేట, హైదరాబాదు-500016 (ఆంధ్ర ప్రదేశ్)

హైదరాబాదు - బొంబాయి రోడ్డుపై పటాన్‌చెరు దగరలోగల ఇనిస్టిట్యూట్ ఫారంలో ఒకటి లేదా రెండు సంవత్సరాల కాంట్రాక్టుపై సేవచేయుటకు పెక్యూరిటీ గార్డుల ఉద్యోగాలకు దిగువ యోగ్యతలుగల వ్యక్తులనుండి దరఖాస్తులు కోరబడుతున్నవి.

1. కనీసం 8-వ తరగతి సంవత్సరాల సర్వీసుగల ఎక్స్ సర్వీస్‌మెన్ మరియు మెడికల్ లేదా క్రమశిక్షణా కారణాలవల్ల డిస్చార్జ్ చేయబడనివారు.
2. ఇంగ్లీషు మాట్లాడుట మరియు అర్థం చేసుకొనుట.
3. కనీసం 5' 4" ఎత్తును కలిగుండాలి మరియు ఆరోగ్యము తగినట్లుండాలి
4. హైదరాబాదు-బొంబాయి రోడ్డుపై పటాన్‌చెరువద్ద గాని లేదా సమీపంలో గాని నివసించుటకు సిద్ధపడాలి.
5. వయస్సు-40 సంవత్సరాలలోపు

ప్రారంభ వేతనం నెలకు రు. 200/- ఇ మరియు 15% ఇంటిఅద్దె అలౌన్సు గలదు మూడునెలలు ప్రొబేషన్ గడువు వుంటుంది ఈగడువు అవసరమయితే పొడిగింపబడును దరఖాస్తులను అడ్మినిస్ట్రేటరుకు దరఖాస్తుచేయాలి మరియు తమరుంటున్న పెక్యూరిటీగార్డు ఉద్యోగానికి దరఖాస్తు అని పేర్కొనాలి దరఖాస్తులను ఈ ప్రకటన వచ్చిన తేదీనుండి 10 రోజులలోగా అందజేయాలి.

ఎమర్జెన్సీకోసం బీహార్ విద్యార్థులకు విదేశాల నుండి ధనసహాయం

కేంద్ర ఉపమంత్రి యాదవ్ ఆరోపణ

పాట్నా, మే 15 (పి టి ఐ)

బీహార్ విద్యార్థులు ఆందోళనకు విదేశాల నుండి ఆర్థిక సహాయం అందినదని కేంద్ర ఉపమంత్రి శ్రీ డి పి యాదవ్ ఆరోపించారు.

మోఫీర్‌లో ఆదివారం నాడు జరిగిన సమావేశంలో ఒక పక్కనే వేస్తూ శాంతియుతంగా జరిగే ఉద్యమాన్ని కాంగ్రెస్ వాదులపై మేడ్ మీద నుండి రాళ్ళు విసిరారని ఆ తరువాత రోజు నుండి విద్యార్థులతో కూడిన గుంపు ఒకవైపు తారతో తారిపెట్టి దాడి చేసి 81 మందిని గాయపరచినదని శ్రీ యాదవ్ అన్నారు.

మరణ, పోలీసులతో ఘర్షణ వివరించడానికై తాను, బీహార్ పరిశీలనమంత్రి సర్యూనాథ్ ఝా పాట్నాకు వెళ్ళి ఉండాలనుకున్నామని శ్రీ యాదవ్ అన్నారు.

బీహార్ పి సి సి తరఫున పక్కనే శ్రీ యాదవ్‌తో కూడా గాయాలు తగిలినట్టు పేర్కొన్నారు.

మోఫీర్‌లో జాతీయపక్ష అధ్యక్షుడి ఒక ప్రకటన తారీకునూ ఆదివారం నాడు అక్కడ విద్యార్థులు ఎమర్జెన్సీ కాని పేర్కొన్నారు. శ్రీ యాదవ్ ఇతర కాంగ్రెస్ నాయకుల దురదృష్టకరమైన పాత్రపై ఉపన్యాసాలు చేసారని రేడియోపై ఉపన్యాసాలు పెగా అంతకుముందు రోజున కాంగ్రెస్ కరాయికర్తలు చేసిన గూండాల సమితి కార్యాలయాన్ని తగులబెట్టినదని పేర్కొన్నారు.

కష్టించడంలో ఆసక్తి ఎవరికీ లేకపోతే దేశం ఏమయ్యేట్టు?

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆవేదన

తిరుపతి, మే 15 (పి టి ఐ)

విద్యార్థులు చదువుపట్ల ఆసక్తి లేదు. కాని సర్టిఫికెట్లు కావాలి అన్నారు కుతకు లోబడడంలో అసక్తి లేదు కాని యుజిసి స్కేళ్ళు కావాలి అన్నారు శ్రీ యాదవ్ అన్నారు.

బీహార్ పి సి సి తరఫున పక్కనే శ్రీ యాదవ్‌తో కూడా గాయాలు తగిలినట్టు పేర్కొన్నారు.

మోఫీర్‌లో జాతీయపక్ష అధ్యక్షుడి ఒక ప్రకటన తారీకునూ ఆదివారం నాడు విద్యార్థులు ఎమర్జెన్సీ కాని పేర్కొన్నారు. శ్రీ యాదవ్ ఇతర కాంగ్రెస్ నాయకుల దురదృష్టకరమైన పాత్రపై ఉపన్యాసాలు పెగా అంతకుముందు రోజున కాంగ్రెస్ కరాయికర్తలు చేసిన గూండాల సమితి కార్యాలయాన్ని తగులబెట్టినదని పేర్కొన్నారు.

భారతమాతా సేవా సంఘం కార్యవర్గం

సికందరాబాద్, మే 15

సికందరాబాద్ కాచిగూడలోని భారతమాతా సేవాసంఘం కార్యవర్గ తక్కువలుగా క్రింద తారు ఎన్నికయినారు.

శ్రీయుతులు బి. కృష్ణ (అధ్యక్షుడు) టి పెంటయ్య (ఉపాధ్యక్షుడు) ఎమ్. లక్ష్మి నారాయణ (ప్రధాన కార్యదర్శి) ఎ. పితల్ (సహాయ కార్యదర్శి) టి. సి. జాగేందర్ కోశాధికారి.

ట్రక్కులలో వేలాది మంది చేరవేత

బొంబాయి, మే 15 (పి టి ఐ)

శివారు ప్రాంతాల నుండి బొంబాయి నగరంలోకి వచ్చే ప్రయాణీకులను చేరవేయడానికి ట్రక్కులు వంద లేదా ప్రయాణాలు చేయాలని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు అన్నారు.

తూర్పు దిశలో మాటుంగా వద్ద పశ్చిమాన మహిమ వద్ద నిలబడి ఈ ట్రక్కుల రాకపోకలను లెక్కించారు.

బొంబాయిలో వరదల మునిసిపల్ సంస్థ వెస్ట్ వారి బస్సులు 1250 కాక ఈ ట్రక్కులు కూడా ప్రయాణీకులను చేరవేసుగాయి. వెస్ట్ రాయలేపు అదనపు బస్సులను వదుపుతున్నారు.

జూన్ రెండవ వారంలో పాకిస్తాన్‌తో చర్చలకు ఇండియా ప్రతిపాదన

న్యూఢిల్లీ, మే 15 (పి టి ఐ)

భారత పాకిస్తాన్ దేశాలమధ్య కమ్యూనికేషన్ సంబంధాలను, ప్రయాణ సౌకర్యాలను పునరుద్ధరించే విషయమై ఉభయ దేశాలమధ్య చర్చలు జూన్ రెండవ వారంలో జరగాలని ఇండియా సూచించింది.

తమ విలాకారులతో, ఇస్లామాబాద్‌లో ఇందుకు సంబంధించిన చర్చలు జరగాలని పాకిస్తాన్ ఇటీవల చేసిన సూచనకు సమాధానంగా ఇండియా పై ప్రతిపాదన చేసింది.

గుడివాడలో ఎరువులను అధికధరకు అమ్ముతున్న వ్యాపారస్థుడికి జుర్మానా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 15

కృష్ణా జిల్లాలోని గుడివాడలో అమ్మోనియం ఫాస్ఫేట్‌ను అధిక ధరకు అమ్మిన వ్యాపారికి ఒక వ్యాపారస్థుడికి గుడివాడ మజిస్ట్రేట్ శ్రీ గజగరాజు వెయ్యి రూపాయల జుర్మానా విధించారు.

గుడివాడ రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ పి. అప్పన్న పోలీసుల సహాయంతో ఎరువుల దీలరగోదాములపై దాడిచేసి అధిక ధరలకు ఎరువులను అమ్ముతున్న వారిని పట్టుకున్నారు.

బాటాకంపెనీ షేర్ హోల్డర్లకు 22 శాతం డివిడెండ్లు

కలకత్తా, మే 15

కలకత్తాలోని బాటాకంపెనీ డైరెక్టరు బోర్డు సమావేశమయి తమకంపెనీ షేర్ హోల్డర్లకు 1973వ సంవత్సరానికి 22 శాతం డివిడెండు ఇవ్వాలని నిశ్చయించారు. 1973 ఆగస్టులో షేర్లు తీసుకున్నవారికికూడా పూర్తి సంవత్సరం లాభాలకు డివిడెండు లభిస్తాయి.

బాటా కంపెనీ 1973లో విక్రయించిన వాణిజ్యం మొత్తం 57కోట్ల 20 లక్షలు. ఎగుమతులు 3 కోట్ల 25 లక్షల మేరకు ఉన్నాయి టాక్సులు పోగు చేసిన తరువాత మిగులు లాభాలు 84లక్షల 44 వేలు.

ఇండియాకు నెదర్లాండ్ ఆర్థిక సహాయం

న్యూఢిల్లీ, మే 15

1974-75వ సంవత్సరానికి నెదర్లాండ్స్ భారతదేశానికి సుమారు 26 కోట్ల రూపాయల మేరకు ఋణ సహాయం చేస్తుంది. ఈ విషయమై రెండు దేశాల ప్రభుత్వాల ప్రతినిధివర్గాలమధ్య ఈనెల 9,10 తేదీలలో హేగ్‌లో చర్చలు జరిగాయి.

ఈ ఋణాన్ని 30సంవత్సరాలకాలంలో తిరిగి చెల్లించాలి. సంవత్సరానికి 2 శాతం వడ్డీ చెల్లించవలసి ఉంటుంది.

ఫిలిమ్ ఎగుమతి కార్పొరేషన్ డైరెక్టర్‌గా తారిఖ్

న్యూఢిల్లీ, మే 15 (పి టి ఐ)

ఈ నెల 20 వ తేదీన కలిసి ఫిలిం ఎగుమతి కార్పొరేషన్ చైర్మన్ పదవి నుండి విరమించుకుంటున్న శ్రీ ఎ. ఎం. తారిఖ్ ఆ తరువాత ఈ కార్పొరేషన్ బోర్డులో ప్రభుత్వ ప్రతినిధిగా కొనసాగుతారని సమాచార శాఖా మంత్రి శ్రీ ఐ.కె. గుజ్రాల్ నిన్న రాజ్యసభలో ప్రకటించారు.

మార్క్సిస్టు సభ్యుడు శ్రీ నిరేన్ ఘోష్ అంతకుముందు లేసిన ఆరోపణలను శ్రీ గుజ్రాల్ ప్రస్తావించి కార్పొరేషన్ పట్టి పదేళ్ళయిందని శ్రీ తారిఖ్ అధ్యక్షులుగా ఉన్న గత ఐదేళ్ళ కాలంలో మనదేశం నుండి ఎగుమతి అయిన తలవ చిత్రాలలో పది శాతం తలవ చిత్రాలను ఈ కార్పొరేషన్ ఎగుమతి చేసిందని తలవచిత్రాలను దొంగతనంగా ఎగుమతిచేయడం నిరోధించడానికి, అమెరికన్ చిత్రాల పోటీని తట్టుకోవడానికి శ్రీ తారిఖ్ కంపెనీకి కల్పించిన అవకాశాలు ఉండడమే యూనివర్సిటీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఒకప్రకటనలో తెలియజేసారు.

కారుప్రమాదంలో జియలాజికల్ సర్వే అధికారులకు గాయాలు

హైదరాబాద్ మే 15 (పి. టి. ఐ)

జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు చెందిన ముగురు అధికారులు ప్రయాణిస్తున్న కారు లారీని ఢీకొనగా వారుముగురు గాయపడారు అదే కారులో ప్రయాణిస్తున్న ఒక శ్రీ మరణించినది. ఆ శ్రీ అధికారులలో ఒకరి సోదరి అని తెలుస్తున్నది.

ఈ ప్రమాదం మొన్న ఇక్కడికి 98 కి.మీ దూరంలో సంభవించినది. గాయపడిన వారిని నిన్న మూర్యాపేట జిల్లాకా ఆస్పత్రిలో చేర్చి వేడు ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. గాయపడిన అధికారులపేరు ఇవి: సూపరింటెండింగ్ జియలజిస్టు శ్రీ ఆర్. ఎస్. బోసు, సీనియర్ జియలజిస్ట్ ఎ. పి. రావు, జగన్నాథం. వీరు అక్కడకు పనిమీద శ్రీ కాకుళం వెళుతుండగా ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తున్నది.

గాంధీ పుట్టిన దేశమే ఇది నాటికకు ఐ. డి. పి. ఎల్ పోటీలలో బహుమతి

హైదరాబాద్, మే 15

హైదరాబాద్ సింథటిక్ డ్రగ్స్ రిక్రియేషన్ క్లబ్ వారు ఈనెల 5 నుండి 10వరకు నిర్వహించిన వజ్రం బాలల పోటీలలో దర్శకత్రి ఆర్ థియోడర్ హైదరాబాద్ ప్రదర్శించిన "గాంధీ పుట్టిన దేశమే ఇది" నాటికకు ఉత్తమ ప్రదర్శన ఉత్తమపాత్ర పోషణ (శ్రీ జె. సిద్దప్ప నాయుడు) బహుమతులు లభించాయి శ్రీ డి. ప్రభాకర్ రచించిన ఈ నాటికలో సర్వశ్రీ జె. సిద్దప్ప నాయుడు పి. రమణారెడ్డి సి. వి. ఎన్. ప్రసాద్, వై. నారాయణ వర ప్రసాదు ప్రదర్శనలు కూడా నడిచారు. ఈ నాటిక నిర్వాహకులు నుండి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. వి. రమణ బహుమతి అందుకున్నారు. ఐ. డి. పి. ఎల్. డివిజనల్ మేనేజర్ శ్రీ ఎన్. కె. రామస్వామి బహుమతులు అందించారు.

గేయ, నాటక విభాగం నాటక ప్రదర్శనలు

హైదరాబాద్, మే 15

భారత ప్రభుత్వ గేయ, నాటక విభాగానికి చెందిన నాటక బృందం ఈ నెల 18వ తేదీ నుండి వచ్చే నెల 4వ తేదీవరకు ఈ క్రింద పేర్కొన్న ఊళ్ళలో నాటక ప్రదర్శనలు ఇస్తుంది.

ఒంగోలు (మే 18.19వ తేదీలు), కొత్తపట్నం (మే 20,21వ తేదీలు), సింగరాయకొండ (మే 23వ తేదీ), కందుకూరు (మే 24వ తేదీ), కనిగిరి (మే 25వ తేదీ), పొదిలి (మే 26వ తేదీ), దర్శి (మే 28వ తేదీ), అద్దంకి (మే 29వ తేదీ), త్రిపురాంతకం (మే 30వ తేదీ), ఎర్రగొండపాలెం (మే 31వ తేదీ), దోర్నాల (జూన్ 1వ తేదీ), గిద్దలూరు (జూన్ 3వ తేదీ), కంభం (జూన్ 4వ తేదీ).

మౌలాలీ రైల్వే ఉద్యోగులకు నగదు బహుమతులు

హైదరాబాద్, మే 15

మౌలాలీ ఫ్రాన్సిస్‌మెంట్ యార్డులో ఈ నెల 12వ తేదీన మూడు 99 వ్యాగన్లు, మిలర్‌గేజ్ వ్యాగనలోకి, 13వ తేదీన 130 వ్యాగనలోకి ఇతర వ్యాగన్ల నుంచి దింపిన సరుకును ఎత్తారు. ఇందుకు ఈ యార్డు సిబ్బందికి దక్షిణమధ్య రైల్వే ప్రధాన ఆపరేటింగ్ సూపరింటెండెంట్ శ్రీ కె. ఎస్. చార్యులు రెండు వందల రూపాయల నగదు బహుమతి ఇచ్చారు.

సనత్‌నగర్ సేవనుండి ఈనెల 11వ తేదీన 184 వ్యాగన్లు, 13వ తేదీన 126 వ్యాగన్లు విడుదల అయ్యాయి. ఇంట నగరాలలో ఇంత పెద్ద సంఖ్యలో వ్యాగన్లు విడుదలకావడం ఇంతకు మునుపు ఎన్నడూ జరగలేదు. ఇందుకు ఈ స్టేషను సిబ్బందికి వందరూపాయలు బహుమానంగా ఇచ్చారు.

పోలియో వ్యాధితో బాధపడుతూ కూడా నమ్మకంతో రోజు తప్పకుండా పనులకు హాజరైన దక్షిణమధ్య రైల్వే ప్రధాన మెకానికల్ ఇంజనీరు కార్యాలయం గుమాస్తా శ్రీ కె. ఎస్. ఆనందకు ప్రధాన మెకానికల్ ఇంజనీరు శ్రీ ఎస్. ఏకాంబరంకు వందరూపాయలు బహుమతిగా ఇచ్చారు.

పెడనుండి గ్యాసు తీసే యంత్రం

న్యూఢిల్లీ, మే 15

ఈనాడు మనం రసాయన ఎరువులకు ఇంధనానికి తీవ్ర సమస్యకొరత ఎదుర్కొంటున్నాము. ఈ పరిస్థితిలో పేడనుండి గ్యాసు తీసే పాలకు పెద్దసంఖ్యలో ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరం ఈ ప్లాంటులు వంటకూ, తాపానికూ, విద్యుత్ మ్యాయ ఇంధనం సమకూరడం కాకపోగా సుపరిశుభ్రమైన ఎరువులుకూడా లభ్యమవుతుంది. దేశంలోని వివిధ ప్రాంతాలలో ఇంతవరకు ఇలాంటి ప్లాంటు 7 వేల వరకు ఏర్పాటు అయ్యాయి ఇవన్నీ బాగా పనిచేస్తున్నాయి.

మనదేశంలో వంటకు ఏడాదుమారు 10 కోట్ల టన్నుల కట్టెలు ఉపయోగించడం జరుగుతున్నది ఇందువల్ల గ్రామ ప్రాంతాలలో వృక్ష సంపద నశించిపోతున్నది గ్రామాలు చిన్న పట్టణాలలో వంటకు పేడతో చేసిన పిడుకలు ఉపయోగించడం ఎంతో కాలంగా జరుగుతున్నది పేడను ఇలా కాల్చివేయడంవల్ల పొలాలకు తగినంతగా ఎరువు లభ్యంకావడంలేదు.

పశుసంపదకు మనదేశంలో కొదువలేదు 1961 లో సేకరించిన గణాంక వివరాలను బట్టి మనదేశంలో 22 కోటి 90 లక్షలకు పైగా పశువులు ఉన్నట్టు తేలింది. ఈ పశువుల మూలంగా సంవత్సరానికి 120 కోటి టన్నులకు పైగా పేడ లభ్యమవుతుందని అంచనా. ఇందులో సుమారు 40 కోట్ల టన్నుల పేడతో పిడకలుచేసి వంటచెరకుగా ఉపయోగించడం జరుగుతున్నది ఇలా కాక దీనిని ఎరువుగా వేసి ఉపయోగిస్తే అదనంగా సుమారు కోటి టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి సాధ్యమవుతుంది. ఖాదీ గ్రామ పరిశ్రమల కమీషను సలహాపై పశుశాఖ నుండి, దేశంలో రెండువేల బాకులలో పేడనుంచి గ్యాసుతీసే ఇరవైవేల ప్లాంటు నెలకొల్పాలని నిర్ణయించింది.

దవుగాగా దేశంధనంఉత్పత్తికి విద్యుత్ దేసేలప్పు మన గ్రామాలలో పేడను ఇంధనంగా ఉపయోగించడాన్ని ఆపలేమని వ్యవసాయ పరిశోధనా వ్యవహారాల భారతీయ మండలి నియమించిన కమిటీ ఒకటి తీర్మానించింది.

గ్రామ ప్రాంతాలలోని ఇళ్ళలో ఈ గ్యాసుపొయ్యల నిర్మాణానికి సిండికేటు బ్యాంకు ఆర్థికసహాయం చేస్తున్నది. ఇందు కోసం ఈబ్యాంకు ఖాదీ, గ్రామపరిశ్రమల కమిషను సహకారంతో ఒకపథకం పాదం భించింది ఈ పథకం విరివిగా వాడకంలోకి వచ్చేందుకు సిండికేటుబ్యాంకు రైతులకు ఋణాలు మంజూరు చేస్తున్నది సరిగా ఉద్యోగులైన ఇంజనీరు ఎవరైనా ఈ ప్లాంటు నిర్మాణానికి సంబంధించిన పనులపేర్వాయిషీ కలిగించడానికి సిద్ధంగాఉంటే వారికి ఆ పని అప్పజెప్పాలనికూడా ఈ బ్యాంకు ఉద్దేశిస్తున్నది ఇంజనీర్లకు ఈ పనులలో భారీ గ్రామపరిశ్రమల కమిషను కమీషను ఇస్తుంది.

ఈబ్యాంకు నుంచి ఋణాలుపొందే రైతులకు, ఇతరులకు ఖాదీ గ్రామ పరిశ్రమల కమిషన్ ఉచితంగా సాంకేతిక సహాయం చేస్తుంది ప్లాంటుకు రూ. 300/-లు చొప్పున బ్యాంకువారు సబ్సిడీకూడా ఇస్తారు.

ఈప్లాంట్లు గ్యాసును తయారుచేయడమే కాక వ్యవసాయోత్పత్తి పెరగడానికికూడా బాగా దోహదం చేస్తాయి. ఈ ప్లాంటు తయారుచేసే గ్యాసుతో తక్కువ ఖర్చుతో హాగలేకుండా వంటచేసుకోవచ్చు.

అక్టోబర్‌లో చివరి పి.యు.సి. పరీక్ష

హైదరాబాద్, మే 15

పి.యు.సి పరీక్షలు వచ్చే అక్టోబర్-నవంబర్ ప్రాంతాల్లో చివరిసారిగా జరుగుతాయనీ ఆతరువాత పి.యు.సి పరీక్షలు ఉండవని ఉస్మానియా యూనివర్సిటీ ప్రకటించింది.

ఇండియన్ స్కూల్ సర్టిఫికెట్ లేదా హయ్యర్ సెకండరీ లేదా హయ్యర్ సెకండరీ మలివర్షన్ పరీక్షలలో తప్పి ఆ తరువాత ఉస్మానియా మెట్రిక్యులేషన్ (11 వ తరగతి) పరీక్షలో ఉత్తీర్ణులయినవారు వచ్చే జూన్-జూలై ప్రాంతాలలో జరిగే పి.యు.సి పరీక్షలో కూర్చోవచ్చునియ్యడం లో అక్టోబర్-నవంబర్ ప్రాంతాలలో జరిగే చివరి పి.యు.సి పరీక్షలో కూర్చొని కృతార్థులు కానప్పనీ ఆతరువాత ఇక అవకాశం ఉండదనీ యూనివర్సిటీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఒకప్రకటనలో తెలియజేసారు.

తెండరు ప్రకటన

1. 1974-75సంవత్సరానికి హైదరాబాదులోగల 10 కళ సంతేమ కేంద్రాలకు ఆహార పదార్థములను సరఫరా చేయుటకు సీలు వేయబడిన తెండరు కోరబడుచున్నవి.

2. తెండరును సీలు కవరులో అందజేయాలి తెండరును లెటర్ హెడ్ లేదా కాగితాలపై పట్టికలో అవసరమయినంగా పేర్కొన్న పతి కనుగు రేట్లను పేర్కొనాలి ఈ పద్దతిని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్, బ్యూరో ఆఫ్ మెటర్నిటీ అండ్ చైల్డ్ హెల్త్, సుల్తాన్‌బజార్, హైదరాబాదు వారినుండి పొందవచ్చును.

3. తెండరువెంట ఆన్ కమ్ టాక్స్ మరియు సేల్స్‌టాక్స్ క్లియరెన్సు మరియు సాల్వెన్సీ సర్టిఫికెట్టును తెండరువెంట జత పర్చాలి.

4. ధరావతు పెకం రు 50/- లను తెండరును అందజేసేరోజున ఈ కార్యాలయంలో చెలించాలి

5. తెండరు డైరక్టరేట్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్, సుల్తాన్‌బజార్, హైదరాబాదుకుచెందిన అసిస్టెంట్ డైరక్టరు ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్, మెటర్నిటీ అండ్ చైల్డ్ హెల్త్, హైదరాబాదు కార్యాలయమునకు 27.6.1974వ తేదీలోగా అందజేయాలి మరియు అవి ఈ కార్యాలయంలో అదేరోజున సాయంత్రం 4.30 గంటలకు హాజరయ్యే కంట్రాక్టర్ల సమక్షంలో తెరవబడును.

6. తెండరును అంగీకరించిన పిదప ఎగ్రిమెంట్ బాండ్ అమలు మరియు నిబంధనల పకారము సెక్యూరిటీ పెకమును డిపాజిట్ చేయాల్సి వుంటుంది

7. 27-6-74వ తేదీ సాయంత్రము 4.30 గంటల తరువాత ఈకార్యాలయంలో స్వీకరింపబడిన తెండరు అంగీకరింపబడదు మరియు అవి నిరాకరింపబడును

డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ తరపున

(DIPR & T-154/74)

ఆడిక్ తుఫాన్

సీలింగ్ ఫ్యాన్

6 సాంకేతి కాంశములు గొప్ప మన్నికనూ, ఎక్కువ గాలినీ కలుగ జేయును



1 సమర్థంగా రూపొందించబడిన మోటారు మితవ్యయంతో కూడిన అధిక మన్నికను కలుగ జేయును.

2 శాస్త్రీయంగా కోణింపబడి సరిసమాన తూకం కల రెక్కలు విస్తారమైన గాలిని చాలా మేరవీచేలా చేసి, తాలు, అదురు లాంటి వాటిని పూర్తిగా తొలగించును. దృఢమైన నిర్మాణం వల్ల రెక్కలు సరియైన కోణాన్ని చాలా కాలం కలిగిఉంటాయి.

3 కంటెన్సర్ సరిగా మోటారుపైనే ఎక్కించబడుటవల్ల సులభ అమర్చికకు పోషణకు తేలిగును.

4 ఒక బాల్, ఒక బుష్‌లకు బదులుగా రెండు బాల్ బేరింగ్‌ల ఎర్పాటువల్ల చాలా కాలం శబ్దం. చికాకు లేని పనితనాన్ని ఫలింపచేయును.

5 ఆ రూపొందించబడిన రిగ్యులేటరు ఉపరితల బైరింగ్‌కు, కనపడ కుండా ఉండెడి బైరింగ్‌కు తగినది—అదనంగా పరియైన తాకిడి మరియు పరిసమమైన వేగగతమును

6 ఆ ప్రఖ్యాతియైన మృదువైన శైలి ఆధునిక గృహములు మరియు కార్యాలయముల అలంకారములకు అదర్శవంతమైనది.

ఈరోజే వేయించండి—జీవిత పర్యంతం హాయిగాసుఖించండి!

ది జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

ట్రేడ్ మార్కు అనుమతింపబడిన ఉపయోగదారు—ది జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

GEC-1174

పేరేయించు వార్త

అన్నిరకముల నాణ్యమైన వస్త్రములపై

25% తగ్గింపు

గ్రాండ్ రిపోర్టు సేల్

బాంబయిలోని ప్రధాన వస్త్రాలు మిల్లులు వారి వస్త్రాలు పేరయించబడినవి

		మిల్లు ధర		అగ్రంపు ధర	
క్యాష్ మిలన్ పర్టింగ్స్	మీటర్‌కు	19	50	11	90
మోడిస్ 80X20 బెరిన్ పర్టింగ్స్	..	25	50	14	80
అజీయా 80X20 బెరిన్ పర్టింగ్స్	..	30	—	21	—
బెరిన్ పాంట్ పీసెస్	ఒక్కొక్కటి	55	—	40	—
మోడిస్‌హాట్‌లైన్ బెరిన్ ప్యాంట్ పీసెస్	..	74	—	47	—
తబన్ నిట్ ప్యాంట్ పీసెస్	..	110	—	88	—
ఊలి ఊలి 644 నైలెక్స్ సారీస్	..	75	—	62	—
ప్రింటెడ్ బెరి వాయిల్ సారీస్	..	50	—	29	75
బీకే మట్కా సారీస్	..	65	—	50	—
ప్రింటెడ్ బెంబర్గ్ జార్జెట్ సారీస్	..	65	—	51	—
ప్రింటెడ్ నిటెడ్ చిఫన్‌సారీస్	ఒక్కొక్కటి	95	—	65	—
2X2 బ్లాట్ పీసెస్	..	12	25	8	95
రుబియా బ్లాట్ పీసెస్	..	6	50	4	25
జియాజీ ప్రింటెడ్ కాటన్	మీటర్‌కు	5	90	4	90

మోడి, బీకే, గార్డన్, లజ్‌యా, టి.ఐ.టి, కమల, భివాని, జియాజీ, ఒ.సి.యమ్. వారి వస్త్రములను అందించు పేరుగాంచిన మిల్లుల తరుపున ఏర్పాటు చేయబడినది.

స్థలము Fashions షోరూమ్ వేడి హైదరి క్లబ్ ఎదురుగా, బషీర్‌బాగ్, హైదరాబాద్ ఫోన్ నెం 38184

ad-ventures

Printed by K. R Pattabhiram 8.Afor the Proprietors of The DeccanChronicle Press 36, Sarojini DeviRoad Secunderabad. Managing Editor and Publisher: K. R. Nandagopal L.M.S.E Editors Gore Sastry